



# విజయభాను





విశాఖపట్నం, ఆదివారం 29-08-2021 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 300 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## 43 కోట్ల ఖాతాలు..

### డిపాజిట్ల మొత్తం 1.46 లక్షల కోట్లు



దిల్లీ: ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజేడీవై) కింద బ్యాంకు ఖాతాల సంఖ్య 43 కోట్లకు చేరింది. అలాగే వాటిలో డిపాజిట్ల విలువ 1.46 లక్షల కోట్లుగా ఉంది. ఈ మేరకు శనివారం కేంద్ర ఆర్థిక శాఖ వివరాలను వెల్లడించింది. అందరికి బ్యాంకింగ్ సేవలు అందించేందుకు 2014 ఆగస్టు 28న కేంద్ర ప్రభుత్వం జన్‌ధన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. పీఎంజేడీవై ప్రారంభమై ఏడేళ్ల పూర్తైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. భారత దేశ ఆర్థిక స్థితిగతులను ఈ పథకం శాశ్వతంగా మార్చివేసిందన్నారు. 'జన్‌ధన్ యోజన లెక్కలేనంత మంది భారతీయులను ఆర్థిక వ్యవస్థలోకి తీసుకువచ్చింది. అలాగే వారి గౌరవాన్ని ఇనుమడింప జేసి, సాధికారతను కల్పించింది. దీనివల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి' అని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఆగస్టు 18, 2021 నాటికి పీఎంజేడీవై ఖాతాల సంఖ్య 43.03 కోట్లకు చేరింది. ఇందులో 55.47 శాతం మంది ఖాతాదారులు మహిళలే. అలాగే 66.69 శాతం మంది ఖాతాదారులు గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉన్నారని ఆర్థిక శాఖ వెల్లడించింది. అలాగే మొత్తం ఖాతాల్లో 85.6 శాతం ఖాతాలు క్రియాశీలకంగా ఉన్నాయని పేర్కొంది. ఒక్కో ఖాతాలో సగటున రూ.3,398 ఉన్నట్లు తెలిపింది. అలాగే జన్‌ధన్ ఖాతాదారులకు జారీ అయిన రూపే కార్డుల సంఖ్య 31.23 కోట్లకు పెరిగింది.

## ఏపీలో కొత్తగా1,321 కరోనా కేసులు..

అమరావతి: గడిచిన 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 64,461 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,321 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి19 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,807 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 1,499 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19 లక్షల 81 వేల 906 మంది డిశ్చార్జ్ అయ్యారు.ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శనివారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం14,853 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,64,71,272 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్రం అధిక ప్రాధాన్యత

### రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు



విశాఖపట్నం : మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని వారికి ఎటువంటి సమస్యలు వచ్చినా త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో మత్స్యకారుల ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి చర్చించడానికి రావడం జరిగిందన్నారు. రింగువలల సమస్యకు సంబంధించి హైకోర్టు తీర్పు ను గౌరవించవలసి ఉంటుందన్నారు. అదే విధంగా హార్బర్, పోర్టు, తీర ప్రాంత జెట్టీలు, మిని హార్బర్లు తదితర సమస్యలకు సంబంధించి మత్స్యకార నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం చర్చించుకోవడానికి మత్సకారులు సంఘటితంగా, సమైఖ్యంగా ఎలాటి వివాధాలకు అవకాశం లేకుండా జీవనానికి కావలసిన విధంగా నడుచుకోవలసి ఉంటుందన్నారు. కాకినాడ నుండి మరియు పొరుగు ప్రాంతాల నుండి వచ్చే మత్స్యకారులు ఎక్కడైన మత్స్య సంపదను దించుకోవచ్చుననే మెరైన్ ఫిషింగ్ చట్టం ఉందని ఉల్లఘించువారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంగవరం పోర్టు తీర ప్రాంతంలో జట్టీలు , మిని హార్బర్లు నిర్మాణాలకు అక్కడ పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హర్బర్ కు అనుసంధానంగా ప్రొసెసింగ్ యూనిట్ ప్లాంటు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మత్స్యశాఖ కమిషనర్ కె.కన్నబాబు మాట్లాడుతూ యారాడలో జెట్టి పెట్టడానికి అక్కడ వాతావరణ పరిస్థితులు సాంకేతికంగా అనుకూలించ లేదు కాబట్టి ప్రత్యాన్మాయంగా హార్బర్ లోనే ట్రాన్స్ పోర్టు ఏర్పాటుకు పోర్టు అనుమతి తీసుకోవడం జరిగిందన్నారు. గంగవరం గ్రామంలో ఉన్న ప్రజానీకానికి పోర్టు కాలుష్యం వలన సమస్యలు ఎదురవుతున్న సేపద్యంలో జిల్లా కలెక్టర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి తగు చర్యలు తీసుకోనే విదంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ముత్యాలమ్మ పాలెం వద్ద ఫార్మా కంపెనీలు విడుదల చేసే వ్యర్ధాల వలన మత్స్యసంపదకు నష్టం వాటిల్లు తున్నదని దానికి సంబంధించి కూడా పి .సి.బి కి వ్రాయడం జరిగిందన్నారు. శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ బోట్లకు ఆయిల్ సబ్సిడి ఇస్తున్నారని, రింగువలలు బేన్ చేసారని తెలిపారు.

ఇతర ప్రాంతాల నుండి వస్తున్న మత్స్యకారులు ఇక్కడ యాంకరింగు చేసుకొనేప్పుడు అభ్యంతరాలు వచ్చి ఘర్షణలు జరుగుతున్నాయని సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. మత్స్యశాఖ కార్పోరేషన్ చైర్మన్ కోలా గురువులు మాట్లాడుతూ హార్బర్ లో ప్రొసెస్ ప్లాంటు చిన్న యూనిట్ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. బోటు లను నడిపేందుకు ఆయిల్ కార్డులను ఇచ్చారని , కొన్ని కారణాల చేత అవి పని చేయడం లేదని తగు చర్యలు తీసుకోవల్సిందిగా కోరారు. హార్బర్ లో ఘర్షణ జరిగి హత్యలు జరుగుతున్నాయని, కాబట్టి సి.సి. కెమెరాలను అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ .డా. ఎ.మల్లిఖార్జున , జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాల రెడ్డి, మత్స్యశాఖ కార్పోరేషన్ డైరక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్, జెడి ఫిషరీస్ లక్ష్మణరావు, ఇతర అధికారులు, మత్స్యకార సంఘాల నాయకులు, ప్రతినిధులు హాజరయ్యారు.

## సీఎం జగన్ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు

### ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



( ఫైల్ ఫోటో )

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా.. ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ట్విటర్ పేజీ నుంచి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. శనివారం ఉదయం ఓ ట్వీట్ చేశారు. ఏపీ సీఎం వైఎస్ జగన్- వైఎస్ భారతి రెడ్డిలకు 25వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ఈ దంపతులకు జగన్నాధుడి, బాలాజీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవితం గడపాలని మనసారా కోరుకుంటున్నట్లు ట్వీట్ ద్వారా తెలియజేశారు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్.

## తెలుగు సమాజం శాసించే శక్తిగా ఎదగాలి

### : సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ



దిల్లీ: తెలుగు భాషను కాపాడుకునేందుకు ఉద్యమస్థాయిలో భాషావేత్తలు కృషి చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. 'వీధి అరుగు- దక్షిణాఫ్రికా తెలుగు సంఘం' సంయుక్తంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ సదస్సులో ఆయన వర్చువల్ గా పాల్గొన్నారు. మాతృభాష లేనిదే మనిషికి మనుగడ లేదన్న సీజేఐ ...ప్రతి ఒక్కరూ అమ్మభాషను మాట్లాడడం ఓ గౌరవంగా భావించాలని పిలుపునిచ్చారు. ఆంగ్లం మోజులో పడి తెలుగు భాషను నిర్లక్ష్యం చేయడం తగదని చెప్పారు.

"కాలానుగుణంగా భాషలో మార్పు రాకపోతే ఆ భాష, సంస్కృతి పతనమైన ఘటనలు ఎన్నో ఉన్నాయి. చైతన్యవంతమైన తెలుగు సమాజం తమ సుదీర్ఘ చరిత్రలో నేటి వరకు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు భాషలో దిద్దుబాట్లు, సర్దుబాట్లు చేసుకుంటూ మనుగడ కొనసాగించగలుగుతోంది. సంక్లిష్ట వచనా ప్రక్రియ నుంచి సరళమైన ప్రక్రియలోకి

తరువాయి 2లో..

## పదో తరగతిలో మళ్లీ మార్కులు

- గ్రేడ్లు, గ్రేడ్ పాయింట్ల తొలగింపు
- గతేడాది నుంచి అమలు
- ఇంటర్ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం ప్రస్తుత విధానం రద్దు

అమరావతి: పదో తరగతిలో గ్రేడ్లు, గ్రేడ్ పాయింట్ల స్థానంలో మళ్లీ మార్కుల విధానాన్ని తీసుకొస్తూ పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి రాజశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు 2010లో తీసుకొచ్చిన గ్రేడింగ్ విధానానికి స్వస్తి పలికారు. ప్రవేశాలు, నియామకాల్లో ప్రతిభను గుర్తించేందుకు గతేడాది నుంచి మార్కులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కువమంది విద్యార్థులకు ఒకే గ్రేడ్ వచ్చినప్పుడు ప్రవేశాలు, నియామకాల్లో సమస్యలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో గ్రేడ్ల స్థానంలో మార్కులు ఇవ్వాలని సంచాలకులు ప్రతిపాదనలు సమర్పించినట్లు వెల్లడించారు. 2019 మార్చి వరకు విద్యార్థులకు గ్రేడ్లు,

తరువాయి 2లో..






## తెదేపా నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి



### గంగవరం పోర్టుపై టీడీపీ అసత్యాలు ప్రచారం చేస్తోంది

### ధరలపై కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు ఎందుకు నిలదీయరు?

### మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం: ఉత్తరాంధ్ర చర్చా వేదిక.. రక్షణ వేదిక పేరిట తెదేపానేతలు పోరాటాలు చేస్తామంటున్నారు.. ఇలాంటి కార్యక్రమాలు చేసేటప్పుడు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఏపీ పురపాలకశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వాలు నడిపిన వ్యక్తులు ఇలా చేయడం మంచి పద్ధతి కాదని, ఆలోచన చేయాలని సూచించారు. "అధికారం కోల్పోయిన వారు ఇలాంటివి చేయకూడదు. జగన్‌మోహ న్‌రెడ్డి సమగ్ర అభివృద్ధితో 3 రాజధానుల నినాదాన్ని తీసుకొచ్చారు. విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తే కోర్టుకు వెళ్లారు. ఏ ఒక్క భవనం కట్టకుండా అడ్డుకు న్నారు. ఏ ముఖం పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి, సుజల స్రవంతి, స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టుపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఏ ఉద్దేశంతో వ్యతిరేకిస్తున్నారు. ఏ హక్కు ఉందని అడుగుతున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను స్వయంగా ముఖ్యమంత్రి వ్యతిరేకించారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులకు ఈ విషయం చెప్పారు. మోదీ ప్రభుత్వంలో అశోక్ గజపతిరాజు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. అప్పట్లోనే ఈ ప్రైవేటీకరణ జరిగింది. ఆనాడు ఎందుకు వ్యతిరేకించలేదు.

# లోకుల గాంధీ మరణం పార్టీకి తీరని లోటు



గాజువాక : ఇటీవలె డెంగ్యూ జ్వరంతో అకాల మరణం చెందిన బీజేపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లోకుల గాంధీ సంతాప సభ శనివారం పాతకర్నవానిపాలెం బీజేపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్బంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ మన్యంలో జన్మించి బీ.టెక్ ఐఐటి(మద్రాసు) లో విద్యాభ్యాసం చేసి విదేశాలలో ఉద్యోగం చేసి స్వస్థలంలో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి పలు సేవాకార్యక్రమాలు చేసి బీజేపి లో చేరి మన్యంలో పాద యాత్ర చేసి చిన్న వయసులోనే అనతి కాలంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా పార్టీకి విశేష సేవలందించి అందరి మన్ననలు పొందిన గొప్ప నేత లోకుల గాంధీ అని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.

గాంధీ రాష్ట్ర స్తాయి నాయకులయి కూడా తనకు పోన్ చేసి పార్టీ కార్యక్రమాలు చేస్తున్నందుకు అబినందించే వారని కల్మసం లేని స్వచ్ఛమైన మనసు గల గొప్ప నేత అని గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి నూకరాజు, బాటా శ్రీను, గోలి శంకరరావు,బొండా యల్లాజీరావు,శ్రీరామ మూర్తి, అప్పలరాజు, గరికిన పైడిరాజు, కిలాని ముసలయ్య, కోసూరు తాతారావు, బొండా శ్రీదేవి,ఆది, సత్తిబాబు, చందు, రామస్వామి, రాజశేఖర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతీ ఒక్కరికి వ్యాక్సినేషన్ వేయండి

- జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు



విశాఖపట్నం :- 18 సంవత్సరాలు పైబడి, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి వ్యాక్సినేషన్ వేయించాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం ఆయన 3వ జోన్ 24 వార్డు పరిధిలోని పాతరేసపుల వాని పాలెం లోని సచివాలయం, పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, నక్కవాని పాలెంలోని సచివాలయంను సందర్శించి వ్యాక్సినేషన్ వేయు ప్రక్రియను, కార్యదర్శుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ కరోనా వైరస్ ను ఎదుర్కొనుటకు వ్యాక్సినేషన్ ఒక్కటే మార్గమని, అందుకు అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ వ్యాక్సినేషన్ వేయాలని, వాలంటీర్లు వారి పరిధిలోని ప్రతీ ఇంటికి వెళ్లి 18 సంవత్సరాలు దాటినా వారికి వ్యాక్సినేషన్ వేయించాలని ఆదేశించారు. అనంతరం నక్కవాని పాలెం లోని సచివాలయాలంలో కార్యదర్శులు బయోమెట్రిక్

హాజరును, వారి మూమెంట్ రిజిస్టర్, డైరీని పరిశీలించి, ప్రభుత్వం అందించే పౌర సేవలు యొక్క కరపత్రాలను ప్రజలకు తెలిపే విధంగా ప్రదర్శించాలని సూచించారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగులో ఉంచకుండా వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు వ్యాక్సినేషన్ ప్రత్యేక డ్రైవ్ లో పాల్గొని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి రెవెన్యూ ఆఫీసరు రమేష, సచివాలయ కార్యదర్శులు, వ్యాక్సినేషన్ వేయు సిబ్బం తదిత రులు పాల్గొన్నారు.

# ప్రజల ముందుకు మరిన్ని సేవలు

- జివిఎంసి ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి) వై. శ్రీనివాస రావు



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి) వై. శ్రీనివాస రావు శనివారం 3వ జోన్ లో 25 వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద రాజుల వెంకట అప్పారావుతో కలసి "సిటిజన్ అవుట్ రీచ్" కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యదర్శులు, వాలంటీర్లు ప్రభుత్వం అమలుపరచే పథకాలు, సేవలు ప్రజలకు ప్రతీ ఇంటికి చేరేలాచూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేసపెట్టిన "సిటిజన్ అవుట్ రీచ్" కార్యక్రమంను ప్రజలకు తెలపాలని అందులో పొందుపరచిన సేవలు అన్ని ప్రజలకు వివరించాలని కార్యదర్శులను ఆదేశించారు. అదే విధంగా సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా చూడాలని, దోమలు వృద్ధి చెందకుండా పి.ఎమ్.ఎల్ ఆయిల్ కాలువలలో జల్లించి యాంటీ లార్వాని నిర్మూలించాలని ఆదేశించారు. వార్డు కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టిన హామీలు 90 శాతం అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్-3 ఎ.పి.డి. పద్మావతి, వైస్సార్ పార్టీ పార్లమెంట్ సెక్రటరీ బోగవిల్లి గోవింద్, ఆర్.పి.లు, వాలంటీర్లు మరియు సచివాలయం సిబ్బంది తదితరులుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గృహ నిర్మాణానికి డిఇలు బాధ్యత వహించాలి




శ్రీకాకుళం : జగనన్న కాలనీల గృహ నిర్మాణానికి ఉప కార్య నిర్వాహక ఇంజినీర్లు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణాలపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శని వారం సమీక్షించారు. జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతం కావడానికి గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రేరణ కల్పించాలని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులను ప్రేరణ కల్పించి త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని, వారిని ఒక ఇంటివారిని చేయాలని ఆయన స్పష్టం చేశారు. 15 రోజుల్లో పునాదుల స్థాయికి కనీసం 35 శాతం గృహాలు రావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 25వ తేదీ నాటికి 20 గృహాల సముదాయం చొప్పున మ్యాపింగ్ జరగాలని ఆయన అన్నారు%ఎ% డ్వాక్రా రుణాలు తీసుకున్న లబ్ధిదారులు ఉన్నారని, పనులు వేగవంతం చేసే అవకాశాలు ఉంటుందని సూచించారు. గృహ నిర్మాణాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. లే అవుట్ ల రెండవ దశ చదును చేసే కార్యక్రమం జరగాల్సి ఉందని, వాటిని ఉపాధిహామీ ద్వారా చేయిస్తామని చెప్పారు. పట్టాలు తీసుకుని నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదని అధికారులు తెలియజేయడంతో పట్టాలు తీసుకొని ఇళ్ల నిర్మాణాలు చెయ్యకపోతే రద్దు చేస్తామని, కొత్త వారికి మంజూరు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రతి లేఅవుట్లో నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం ఉండాలని ఆయన ఆదేశించారు.

# ధరలు దిగిరావాలి.... జగన్ దిగిపోవాలి



ములగాడ :అడ్డూ అదుపులేని ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు బెంబేలెత్తిపోతుంటే ఈ రాష్ట్ర పాలకులకు కనీశం చీమ కుట్టినట్లయినా లేదని విశాఖజిల్లా అర్బన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పొలిమేర సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు పశ్చిమ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే పి గణబాబు సూచనల మేరకు విశాఖ జిల్లా అర్బన్ తెదేపా ఉపాధ్యక్షులు పొలిమేర సీతారాం ఆధ్వర్యంలో శనివారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో నిరసన కార్యక్రమం చేపట్టడమైనది. ముందుగా శ్రీహరిపురం కొరమండల్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి రామకృష్ణపురం పెట్రోల్ బంక్ వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఒక్క చాన్స్....ఒక్క చాన్స్.....ఒక్క చాన్స్...అని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు పెద్ద కుచ్చు టోపి పెట్టారని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా ప్రజలు విలవిలలాడుతుంటే ఎలా ఆదుకోవాలని ఆలోచించడం మానేసి పేద ప్రజల నెత్తిన గుదిబండలా ధరలను పెంచుకుంటూ పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి ఉండేటప్పుడు అసెంబ్లీ సమావేశాలు సమయంలో, పాదయాత్ర సమయంలో ఎక్కడబడితే అక్కడ గొంతు చించుకొని పెట్రోల్ , డీజిల్ ధరలు పెరుగుదలకు కారణం నారా చంద్రబాబునాయుడు అని అన్నారని, నేడు చమురు ధరలు సెంచిరీలు దాటడానికి కారణం ఎవరని సీతారాం నిలదీశారు. డీజిల్ ధరలు విపరీతంగా పెరగడం వలన రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని అన్నారు. ధరలను అదుపుచేయలేని ప్రభుత్వానికి పాలించే హక్కు లేదని పెంచిన ధరలు దిగిరావాలి. జగన్ దిగి పోవాలి అని నినదించారు.

విశాఖ జిల్లా అర్బన్ తెదేపా కార్యదర్శి కాకి పోలిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి రాష్ట్ర పాలన తిరోగమనంలో పయనిస్తోంద న్నారు. కూలీలకు పనులు లేవు, ఉపాధి అవకాశాలు లేవు, నిత్యావసర ధరలు అదుపులో లేవు , కొత్త పరిశ్రమలు ఈ రాష్టానికి వచ్చే అవకాశం లేదు, ఉన్న పరిశ్రమలకు దిక్కు లేదు మరి ఈ ప్రభుత్వం దేనికని నిలదీశారు. 61వ వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేశ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి పెచ్చుమీరిందని అన్నారు. అక్రమాలకు, బెదిరింపులకు చిరునామాగా రాష్టాన్ని తయారు చేశారని, ఈ విషయంలో మాత్రం దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా ఉంటుందని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు చింతలపూడి సత్యాన్నారాయణ, నేతలు జోగి, పి అజయ్, సి హెచ్ రాము, జి జయశంకర్, పోతబత్తుల శ్రీనివాస్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## తెలుగు సమాజం శాసించే శక్తిగా ఎదగాలి

మహాప్రస్థానం సాగింది. ఈ ప్రస్థానంలో ముందు చూపుతో, తగు మార్పులతో ప్రగతిశీలకంగా భాషను మలచినటువంటి యుగపురుషులలో గిడుగు రామ్మూర్తి పంతులుగారు అగ్రగణ్యులు. సమకాలీకులైన గురజాడ వెంకటఅప్పారావుగారు, కందుకూరి వీరేశలింగం పంతులుగారు, గిడుగు రామ్మూర్తిగారి త్రయం సాహితీ, సామాజిక సంస్కరణలతో తెలుగు భాషను సామాన్య ప్రజల భాషగా మలిచారు. స్వాతంత్ర్యం సిద్ధించాక తెలుగు భాషలో తెలుగుదనాన్ని మళ్లీ ఎంతో చాకచక్యంగా ఉపయోగించి తెలుగు ప్రజలను ఆలోచింపజేసి వారి అభిమానాన్ని చూరగొన్న ఘట్టం మాతరం వారందరం చూడగలిగాం" అని జస్టిస్ ఎన్వీ రమణ వివరించారు.

"నందమూరి తారకరామారావుగారు అగ్రశ్రేణి సినీనటుడిగా వెలుగొందడం వలనే ఆయన సులువుగా అధికారంలోకి రాగలిగారని సాధారణంగా అందరూ అభిప్రాయపడుతుంటారు. ఆనాటి రాజకీయ పరిస్థితులు ఆయనకు కచ్చితంగా అనుకూలించాయి. అందులో సందేహం లేదు. కానీ, నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రం ఇందుకు కాస్త భిన్నంగా ఉంది. ఊరారా తిరిగి సరళమైన సామాన్యుడి భాషలో అద్భుతమైన ఉచ్చారణతో అనర్గళంగా ప్రసంగించి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని తట్టిలేపిన ఆయన వాక్చాతుర్యం ఆయన విజయంలో కీలక పాత్ర వహించింది. ఎందరో తారలను అందలమెక్కించిన సినిమా రంగంలో కూడా తెలుగు భాష పరిస్థితి దయనీయంగా ఉంది. తెలుగు సినిమా అర్థం కావాలంటే ఇంగ్లీష్ లో సబ్ టైటిల్స్ చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలుగు భాషను కాపాడే బాధ్యత ప్రసార మాధ్యమాలపై కూడా ఉంది. ఇకనైనా మేల్కొని దిద్దుబాటు దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తున్నాను. తెలుగు భాషకు గతంలో ఎన్నడూ లేనంతగా ముప్పు పొంచి ఉంది. కాపాడుకునేందుకు ఉద్యమ స్థాయిలో భాషాభిమానులందరూ సిద్ధం కావాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా మన భాషను మలచుకుంటూ ... ప్రపంచ భాషల్లోని మంచిని సమ్మిళితం చేసుకుంటూ మన భాషను సుసంపన్నం చేసుకోవాలి. అదే సమయంలో తెలుగు మాధ్యమంలో చదవితే భవిష్యత్ ఉండదనే అపోహలు తొలగించాలి. డిగ్రీ వరకు నేను తెలుగు మాధ్యమంలోనే చదివాను. ఇంగ్లీషు అభ్యాసం ఎనిమిదో తరగతిలో మొదలైంది. ఉద్యోగ ధర్మం కనుక ఆంగ్లంలో అభ్యాసం, వాడకం కొనసాగిస్తున్నాను. పల్లెటూరిలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో మాతృభాషలో చదువుకుని ఈరోజు నేను ఈ స్థాయికి చేరుకోగలిగాను. పాఠ్య పుస్తకాలు, విద్యాబోధన వ్యవహారికంలో కొనసాగడం నా లాంటి వారికి ఎంతో ఉపయోగపడింది. మనుషులంతా ఆలోచించేది మాతృ భాషలోనే.. ఆ మాతృభాషలో విద్యాబోధన కొనసాగితే కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. పోటీని తట్టుకోవాలంటే ఇతర భాషలను, ప్రధానంగా ఆంగ్ల భాషను విస్మరించలేం. అలా అని ఆంగ్లం కోసం తెలుగును త్యాగం చేయాల్సిన అవసరం లేదు. నాకంటే మెరుగైన వనరులున్నటువంటి ఈతరం వారు ఇంకెన్నో విజయాలను సాధించగలుగుతారు. ఆత్మ విశ్వాసం ముఖ్యం. తెలివి తేటలకు తెలుగువాడిలో కొదవలేదు. మన భాషే బలంగా తెలుగు సమాజం కూడా శాసించే శక్తిగా ఎదగాలనేదే నా ఆకాంక్ష " అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

## పదో తరగతిలో మళ్లీ మార్కులు

గ్రేడ్ పాయింట్లు ఇస్తారు. 2020 మార్చి నుంచి మార్కులు కేటాయిస్తారు. కరోనా కారణంగా గత రెండేళ్లుగా పరీక్షలను నిర్వహించలేదు.


ఇంటర్ ప్రవేశాల కోసమే..

ఈ ఏడాది ఇంటర్ ప్రవేశాలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. పదో తరగతిలో గ్రేడ్లు, గ్రేడ్ పాయింట్లు ఉన్నందున సీట్ల కేటాయింపు కష్టంగా మారింది. అంతర్గతంగా ప్రభుత్వ పరీక్షల విభాగం నుంచి మార్కులను తీసుకొని, ఆన్‌లైన్ ప్రవేశాలు నిర్వహించాలని మొదట భావించారు. విద్యార్థులకు మార్కులు ఇవ్వకుండా ఇంటర్ విద్యామండలికి ఇస్తే న్యాయ వివాదాలు వస్తాయని పరీక్షల విభాగం వెల్లడించింది. దీంతో ప్రభుత్వం గ్రేడింగ్ వ్యవస్థనే రద్దుచేసింది. దాని స్థానంలో మార్కుల విధానాన్ని తీసుకొచ్చింది.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జ్యూా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్కులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...



**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది. **బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది. **ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది. **ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది. **శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేనంకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరు స్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# రావాడ జనసైనికుల ఆర్థిక సహాయం

## సర్పంచ్ మోటూరు సన్యాశినాయుడు చేతులు మీదగా అందజేత



పరవాడ : విద్యుత్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న రావాడ పంచాయతీ ధర్మారాయుడుపేట గ్రామానికి చెందిన పాల నరేంద్ర కొన్ని రోజుల క్రితం విద్యుత్ పనులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీనితో పాల నరేంద్రకు ఉపాధిలేక కుటుంబ పోషణ, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ కుటుంబం పడుతున్న కష్టాలను గమనించిన రావాడ జనసైనికులు 'మానవసేవే మాధవసేవ' అనే నినాదంతో జనసేన పార్టీ యూత్ సహకారంతో ఆ కుటుంబానికి సుమారు రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు, 10వేలు రూపాయలు నగదును శనివారం జనసైనికులు స్థానిక సర్పంచ్ మోటూరి సన్యాసినాయుడు చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో మోటూరు హరి, మోటూరు కాశీ, ఎం.సత్తిబాబు, ఎం.నాగు, బి.శ్రీనివాస్, కె.జగదీష్, జనసైనికులు తది తరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో తెలుగు తమ్ముళ్లు నిరసన

## పెంచిన పెట్రోల్ , డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి




అచ్యుతాపురం : పెంచిన పెట్రోల్ , డీజిల్ , వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో తెలుగు తమ్ముళ్లు మానవ హారంగా ఏర్పడి పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని నిరసన చేపట్టారు.

ఈ కార్యక్రమంలో...

మాజీ ఎంఎల్సి పప్పల చలపతిరావు, టిడిపి నాయకులు రాజాన రమేష్ కుమార్, మేరుగు బాపునాయుడు, పొన్నమల్ల కొండ బాబు, ధర్మిరెడ్డి నాయుడు బాబు (డ్రీమ్స్), కూనిశెట్టి రమణ, పుర్రె శ్రీనివాసరావు, అధిక సంఖ్యతో నాలుగు మండలాల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమిలి తహసీల్దార్ ఈశ్వర్‌రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ అప్పలరెడ్డి



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగనివిధంగా మొట్టమొదటి సారిగా రెడ్డిల కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ 2వ వార్డు తగరపువలసకు చెందిన సీరపు అప్పల రెడ్డి ని నియమించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి రెడ్డి కులం బలోపేతం చేసేందుకు తన కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో భీమిలి లో అత్యధికంగా రెడ్డిలు ఉన్న 2వార్డు నుండి నాయకులు రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ అప్పలరెడ్డి భీమిలి తహసీల్దార్ ఈశ్వర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి రెడ్డి కుల వెనుకబాటుతన్నాన్ని, రెడ్డి సోదరులు ఎదుర్కొం టున్న ఇబ్బం దులు వివరించారు. ఈ విషయంపై భీమిలి తహసీల్దార్ ఈశ్వర్ రావు సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ జగన్ జాతీయ సేవ ట్రస్ట్ జాతీయ జాయింట్ డైరెక్టర్ కె. పైడి రాజు రెడ్డి,చిప్పాడ వెంకటేష్, శిల్లా వంశీ రెడ్డి, సరగడ నాగి రెడ్డి,చెట్ల ఎల్లయ్య రెడ్డి, చెట్ల ఠాగూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి డిఎస్‌పి చేతుల మీదుగా

## ట్రాఫిక్ పరికరాలు పంపిణీ



చోడవరం : చోడవరం పోలీస్ సర్కిల్ పరిధిలో గల ఏడు పోలీస్ స్టేషన్ల సిబ్బందికి అవసరమైన ట్రాఫిక్ పరికరాలను అనకాపల్లి డి.ఎస్.పి. కే శ్రావణి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. చోడవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి పాల్గొని ఆమె చేతుల మీదగా ట్రాఫిక్ పరికరాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంతోపాటు, సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. దిశ యాప్ ప్రతి ఒక్కరూ మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని, అలాగే ట్రాఫిక్ నియంత్రణకు వాహనదారులు సహకరించాలని కోరారు.

అనంతరం వెంకన్నపాలెం జంక్షన్ లో 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు సహక రించిన సర్పంచ్ ఈశ్వరరావు ను డి.ఎస్.పి చేతుల మీదగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సిఐ, ఎస్ ఐ అట్టాడ విభీషణ రావు తో పాటు, సర్కిల్ పరిధిలో గల పోలీస్ సిబ్బంది, మోటార్ వర్కర్స్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ



ములగాడ : మహా విశాఖ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల,శ్రీహరిపురం లో శనివారం సామాన్య శాస్త్రం సబ్జెక్ట్ పై 6వ,7వ తరగతులు బోధించే ఉపాధ్యాయులకు ఒక రోజు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించబడినది. ఈ కార్యక్రమం లో నగరంలో గల అన్ని ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాల నుండి 35 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నకు రిసోర్స్ పర్సన్స్ గా ఎం.ఎస్. ప్రకాశరావు, వి.వి. జానకి రాం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి కృష్ణారావు కూడా పాల్గొన్నారు.

# దీక్షలు విరమించిన జర్నలిస్టులు




గాజువాక : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గత 12 రోజులగా గాజువాక జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్ లో నిరాహారదీక్ష చేస్తున్న జర్నలిస్టులు శనివారం దీక్షలను విరమించారు. ప్రభుత్వం జి ఎస్ టి ఎత్తివేసి చిన్న పేపర్లు కి ఎక్రిడేషన్ఇవ్వడానికి జి ఓ రిలీజ్ చేసిన సందర్భంగా జర్నలిస్టుల దీక్ష ను గాజువాక వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్రాన్, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ వారణాసి దినేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కోవిడ్ వ్యాక్సినేషన్

గొలుగొండ : గొలుగొండ పిహెచ్‌సి పరిధిలో పలు గ్రామాల్లో శనివారం ముమ్మరంగా కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని గొలుగొండ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్యామ్‌కుమార్ తెలిపారు. 18 సంవత్సరాలపైబడిన వారందరికి కూడా వ్యాక్సిన్ ఇస్తున్నామన్నారు. కరోనా పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తప్పనిసరిగా మాస్కులు ధరిస్తూ కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు.

## అడ్డగోలుగా పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలంటూ టీడీపీ నాయకుల నిరసన ర్యాలీ

చోడవరం : అడ్డగోలుగా పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర ధరలను తగ్గించాలంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు చోడవరంలో శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనురు మల్లు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుద్ధ నాగ జగదీష్ , నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు పాల్గొని ప్రధాన రహదారి మీదుగా నిరసన రాలి చేపట్టి, కొత్తూరు జంక్షన్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణం పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెదబాబు, జడ్పీటిసి సభ్యులు కనీ శెట్టి మత్స్య రాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, పల్ల అర్జున, దొడ్డి కిషోర్, ముడుసు గోవింద, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్, జెట్టి మాణిక్యం, వేగి శ్రీనివాసరావు, మాదిరెడ్డి జోగినాయుడు, చిన్న, ఆయా గ్రామాల టిడిపి సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి పేరుతో రూ.125 నాణేన్ని విడుదల చేయాలి

గొలుగొండ : స్వాతంత్ర సమరయోధుడు సుభాష్‌చంద్రబోస్ వలే అల్లూరి పేరుతో రూ.125 నాణేం విడుదలకు కృషి చేయాలని అల్లూరి యువజన సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు అనకాపల్లి ఎంపి సత్యవతికి ఒక ప్రకటనలో కోరారు. అల్లూరి సీతారామరాజు, సుభాష్‌చంద్రబోస్ ఇద్దరూ యోధులని ఆశయాలు, సిద్దాంతాలు ఒక్కటేనని పేర్కొన్నారు. ఆయనకు దక్కిన ఈ ఘనత అల్లూరికి కూడా దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పార్లమెంట్ ఆవరణలో అల్లూరి విగ్రహం ఏర్పాటుకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా కార్యరూపం దాల్చడం లేదని వాపోయారు. తమకు అనుమతి ఇస్తే ఎంత ఖర్చైనా భరించి కేంద్ర నిబంధనలకు అనుగుణంగా విగ్రహం ఏర్పాటుకు తాము సిద్దంగా ఉన్నామని వివరించారు. ఈ దిశగా అనుమతులు లభించేలా కృషి చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

## నిరుద్యోగులు న్యాయం చేయాలి

మాకవరపాలెం : స్మార్ట్ విలేజ్ ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో డబ్బులు చెల్లించి మోసపోయిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని బిజెపి ఒబిసి కార్యవర్గ సభ్యుడు అడిగర్ల రాంబాబు ఓ ప్రకటనలో కోరారు. మండలంలోని వజ్రగడ, కొండలఅగ్రహారం, పాపయ్యపాలెం, చంద్రయ్యపాలెం, బూరుగుపాలెం, తూటిపాల, రాచపల్లి, రామన్నపాలెం గ్రామాల్లో నిరుద్యోగులకు స్మార్ట్ విలేజ్ పేరుతో ఉద్యోగాలిప్పిస్తామని బిజెపిలోనే ఉన్న ఒక వ్యక్తి నగదు వసూలు చేసినట్టు ఆరోపించారు. అతనిపై బిజెపి అగ్రనేతలు చర్యలు తీసుకొని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని రాంబాబు కోరారు.

# 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ఓదార్పుయాత్ర



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్.జగన్ మోహన్ రెడ్డి, ఉత్తరాంధ్ర పెద్దలు రాజ్య సభ సభ్యులు గౌరవ వి.విజయ సాయి రెడ్డి ఆదేశాలు ప్రకారం శనివారం 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ఓదార్పు యాత్ర చేపట్టారు. వార్డు వైయస్ఆర్‌సీపీ కార్య కర్త అయిన అప్పలరాజు సుమారు 28 సంవత్సరాలు డైలీ పనులు చేసుకుంటూ జీవనంను సాగించే వారు. కడుపులో నొప్పి ఎక్కువగా ఉంది అని హాస్పిటల్ వెళితే ఆక్సిజన్ లెవల్ పడి పోయింది. ఊపిరి అందక చనిపోయారు. వెంటనే విషయం మన కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. మన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని జగన్ అన్న భీమా పథకం ద్వారా రావాల్సిన సహాయం కోసం వాలంటీర్ల ద్వారా ఎంటర్ చేసి ప్రభుత్వ సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం విఎంఆర్ ఫౌండేషన్ ద్వారా చెక్ రూపంలో సహాయం అందజేశారు.

# లోకులగాంధీ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



గాంధీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

కొయ్యూరు : ఇటీవల మృతి చెందిన బిజెపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లోకులగాంధీ కుటుంబానికి శనివారం అరకు ఎంపి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శరభన్నపాలెం లోని గాంధీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వనం మనంలో భాగంగా

# మొక్కలు నాటిన ఎంపీ, ఎమ్మెల్యే



కొయ్యూరు : కొయ్యూరు మండల పర్యటనలో భాగంగా అంతాడ పంచాయతీలో వనం మనం కార్యక్రమం సందర్భంగా అరకు ఎంపి గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మొక్కలను నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు మొక్కల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుర్ల చంద్రరావు, మండల అధ్యక్షులు జల్లి బాబులు, వైసిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి అని కోరుతూ ధర్నా



పరవాడ : పెట్రోలు, డీజిల్ నిత్య అవసరం సరుకులు ధరలు తగ్గించాలి అని మాజీ శాసన సభ్యులు బండారు సత్యనారయణ మూర్తి ,గండిబాబ్జి ఆధ్వర్యం లో పెందుర్తి లో ధర్నా కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో...

బండారు, గండి మాట్లా డుతూ ఈ ప్రభుత్వం చాలా దారుణంగా ధరలు పెంచి సామాన్య ప్రజలు నడ్డీ విసురుతున్నారు అన్నారు. సామాన్యులుఈ ప్రభుత్వం లో బతకలేక పోతున్నారు అన్నారు...పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని ఈ ప్రభుత్వము డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో...

పరవాడజెడ్పీటీసీ అభ్యర్థి అట్ట సన్యాసి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, టిఎన్ టియుసి అద్యక్షులు రొంగలి గోపాల్ కృష్ణ ,చింతకాయల అమర్, పైలా సింహాద్రి నాయుడు, వెన్నెల అభి నాయుడు, గొంపమారునాయిడు, వీరు నాయుడు, చింతకాయల రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఎస్ ను రద్దు చేయాలి



అచ్యుతాపురం : సీపీఎస్ రద్దు కోసం ఫ్యాప్టో, ఏపి సీపీఎస్, ఉద్యోగ సంఘాలు ఆద్వర్యంలో సెప్టెంబర్ 1 న జిల్లా కేంద్రంలో జరప తలపెట్టిన నిరసన సభకు ఉపాధ్యాయలు తరలిరావాలని ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం దోసూరు ఉన్నత పాఠశాలలో ఫ్యాప్టో ప్రతినిధులు సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జి మధు, సబ్బారపు నూకరాజు, బేత శంకరరావు, జి ఎస్ ప్రకాష్, సరళాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మత్తులో యువత చిత్తు

ఒకప్పుడు యువత మద్యపానం, ధూమపానం తదితర చెడు వ్యసనాలపాలై ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో సతమతమయ్యేవారు. ఇప్పుడు యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతోంది. దీనివల్ల వీరికి తాత్కాలిక ఆనందం కలుగుతున్నా...వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోడానికి ఉపయోగపడుతున్నా...అది ఇంటిని, ఒంటిని, కుటుంబాన్ని ధ్వంసం చేస్తుంది. నిజానికి ఇది ఒక వ్యసనం కింద మారనంత వరకూ ఇందులోంచి బైట పడడం అంత కష్టమేమీ కాదు. ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, కొలంబియా, మెక్సికో, పాకిస్తాన్‌తో పాటు ఇండియాను మాదక ద్రవ్య వాణిజ్య కూడలిగా అమెరికా ప్రభుత్వ నివేదిక ఒకటి గతంలో పేర్కొంది. అమెరికా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ, బ్రిటన్ జాతీయ నేర విభాగం, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్, ఆస్ట్రేలియా మాదక ద్రవ్య నియంత్రణ విభాగాలు ఎక్కడికక్కడ ఉచ్చు బిగిస్తుండటం వల్ల దక్షిణ అమెరికా లోని మత్తు పదార్థాల తయారీ ముఠాలు భారత్ వైపు దృష్టి సారిస్తున్నట్లు విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. వాటి ఎజెండాను అమలు కానిస్తే దేశానికి అంతకు మించిన విపత్తు మరొకటి ఉండదు.

ఇటీవల మన సినీ పరిశ్రమకు కూడా మాదక ద్రవ్యాల వినియోగంతో సంబంధాలు వున్నాయనే వార్తలు వచ్చాయి. 2020 ప్రపంచ డ్రగ్ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 269 మిలియన్ ప్రజలు 2018 నాటికి మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు తేలింది. 2009తో పోల్చుకుంటే ఇది 30 శాతం ఎక్కువ. హైదరాబాద్, ముంబై వంటి మహా నగరాలలో యువత డ్రగ్స్‌కి బానిసలు అవుతున్నారు. ఓటమిని తట్టుకోలేక, చదువులు బుర్రకు ఎక్కక, చెడు స్నేహాలు...వంటి అనేక కారణాల వల్ల వీరు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన కాలాన్ని, ఆరోగ్యాన్ని, జీవితాన్ని కోల్పోతున్నారు. వీరు ప్రారంభంలో సరదాగా డ్రగ్స్ తీసుకొంటారు. లేదా ఎవరైనా వీరికి అలవాటు చేస్తారు. కొన్ని విద్యాలయాలు కూడా డ్రగ్స్ వినియోగ కేంద్రాలుగా మారుతున్నాయి. విదేశాల నుంచి కూడా మన దేశానికి డ్రగ్స్ అక్రమ రవాణా జరుగుతోంది. కొకైన్ వంటి నిషేధిత డ్రగ్స్ నుండి మరికొన్ని అనుమతి ఉన్న మందులను కూడా అవసరం లేకపోయినా వాడటం, లేదా పరిమితికి మించి వాడటం వల్ల తీవ్ర స్థాయిలో మానసిక సమస్యలు వస్తాయి. విచక్షణ కోల్పోతారు. మెదడు, నాడీ వ్యవస్థపై తీవ్ర చెడు ప్రభావం పడుతుంది. ఫలితంగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డవారు హింసాత్మక ప్రవృత్తిని పెంచుకుంటారు. కొన్నిసార్లు ఆత్మహత్యకు పాల్పడతారు.

మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల వచ్చే నష్టాలను వివరించడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. పాఠశాల స్థాయిలో తప్పనిసరిగా పిల్లలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. ప్రభుత్వాలు కూడా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. విద్యాలయాల్లో యువతకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలి. తద్వారా కొంత వరకు ఈ సమస్యను అధిగమించవచ్చు.

## గొర్లి గోపికి అభినందనలు వెల్లువ



పరవాడ : పరవాడ మండలము గొర్లివానిపాలెం పంచాయితీ సర్పంచ్ గొర్లి అమ్మలు కుమారుడు గొర్లిగోపికి వైయస్ అర్ సిపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించబడ్డారు. శనివారం స్దానిక వైసిపి పార్టికార్యలయంలొ వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు జన్మధిన వేడుకుల్లో పాల్గోన్న గొర్లి గోపిని మరియు పైలశ్రీనువాసురావును గజమాలతో సత్కరించారు. అనంతరము దుశాలువాతో సత్కరీంచి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలూ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాస్ అండ్ టెయిల్స్ ప్రీమియం పెట్ క్లినిక్ వార్షికోత్సవం




విశాఖపట్నం : పాస్ అండ్ టెయిల్స్ ప్రీమియం పెట్ క్లినిక్ ఐదో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. శ్రీధర్, ఆధ్వర్యంలో "పిల్లుల ఆరోగ్యం మరియు వాటి పరిరక్షణ" పై ఈ సందర్భంగా అవగాహనా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి.వి.ఎం.సి అడిషనల్ కమిషనర్ డాక్టర్. వి. సన్యాసిరావు, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో యానిమల్ హస్బెండరీ జాయంట్ డైరెక్టర్ డాక్టర్ డి.రామక్రిష్ణ, డిప్యూట్ డైరెక్టర్ డాక్టర్.ఎన్.కరుణాకర్, వి.ఐ.పి.పి.ఎ అధ్యక్షులు డాక్టర్ ఎ. రవికుమార్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పెంపుడు జంతువుల సంరక్షణ పై మరిన్ని అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సంస్థ వార్షికోత్సవం పురస్కరించుకొని పెంపుడు జంతువులకు సాధారణ ఆరోగ్య తనిఖీ నిర్వహించి యాంటీ రాబిస్ టీకాను వేశారు. సుమారు 150 మంది పెట్ పేరెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ నెడ్ క్యాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు కి సీతమ్మదార క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకంక్షలు తెలిపిన సితమ్మదార తహశీల్దార్ జ్ఞానవేని

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం మరియు పండ్లు పంపిణీ చేసిన కె.కె రాజు



మురళీనగర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి, భారతి ల పెళ్ళిరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 49వ వార్డు పట్టాభి రెడ్డి గార్డెన్స్ వానప్రస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,14వార్డు కార్పొరేటర్ కఠారి.అనిల్ కుమార్ రాజు, 48వార్డు ఇంచార్జ్ నీలి రవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, వానప్రస్థ వృద్ధాశ్రమం నిర్వాహకులు రొబ్బి శ్రీనివాసరావు(నివాస్), 49వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### ఐసిడిఎస్ పిడి సీతామహాలక్ష్మి

**డివిజన్లోని సిడిపిఓలు, సూపర్వైజర్లు యూనియన్ లీడర్ లతో సమావేశం**



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : డివిజన్ పరిధిలోని ఐసిడిఎస్ సిడిపిఓలు సూపర్వైజర్లు కు ఏఐటీయూసీ సి ఐ టి యు యూనియన్ల లీడర్లతో నర్సీపట్నం సిడిపిఓ కార్యాలయం లో శనివారం జాయింటు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీతామహాలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. టిఏ బిల్లులు, జీతాల పెంపుదల, సెల్ఫోన్లు, పాల సరఫరా తదితర విషయాలపై వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం తమ స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ అనంతలక్ష్మి , సిడిపిఓలు రమణి, అరుణ కుమారి, నీలిమ, పలువురు సూపర్వైజర్లు పిడి కార్యాలయ సిబ్బంది లలిత, సుబ్రమణ్యం, అంగన్వాడీ కార్యకర్తలు ఏఐటీయూసీ సిఐటియు లీడర్లు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : శ్రావణ; తిథి : సప్తమి రా.9.59; కృత్తిక పూర్తి ( 24-0) వ.సా.5.04ల 6.50. | ఆదివారం 29-08-2021

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలో చనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవ కాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగి స్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయ వాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడి టర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పని భారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కుకుంటారు.



# హయగ్రీవావతారం

## సంకీర్తన

సకల చరాచర సృష్టికి కర్త అయిన బ్రహ్మకు శక్తిని ఇచ్చేవి వేదాలే, ఆ వేదాల సంరక్షణలో నిరంతరం మహావిష్ణువు నిమగ్నమై ఉంటాడని, విష్ణుతత్వ మహత్యాన్ని, వేద విజ్ఞాన ఔన్నత్యాన్ని గురించి ఈ కథ తెలియజేస్తుంది. శ్రీ మహావిష్ణువు దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం ఎన్నో విధాలుగా ఎన్నెన్నో సందర్భాల్లో అవతరించాడు. తేజోవంతమైన రూపంతో ఆయన హయగ్రీవావతారం పొంది వేదాలను రక్షించాడు. కేవలం వేదోద్ధరణ లక్ష్యంగా హయగ్రీవావతారం కనిపిస్తుంది. పూర్వం శ్రీ మహావిష్ణువు నాభికమలంలో ఆసీనుడై ఉన్న సృష్టికర్త బ్రహ్మ తన పనిలో తాను నిమగ్నమై ఉండగా మధుకైటభులు అనే ఇద్దరు రాక్షసులు గదలను ధరించి మెల్లగా బ్రహ్మదగ్గరకు చేరి మనోహర రూపాలతో భాసిల్లుతున్న నాలుగు వేదాలను అపహరించారు. బ్రహ్మ చూస్తుండగానే అపహరించిన వేదాలతో ఆ దానవులు సముద్రంలో ప్రవేశించి రసాతలానికి చేరారు. వేదాలను కోల్పోయిన బ్రహ్మ వేదాలే తనకు ఉత్తమ నేత్రాలని, వేదాలే తనకు ఆశ్రయాలని, వేదాలే తనకు ముఖ్య ఉపస్యాలని అవి లేకపోతే తాను సృష్టిని చేయడం కుదరదని విచారిస్తూ ఆ ఆపద నుంచి ఎలా బయటపడాలా అని ఆలోచించసాగాడు. ఆయనకు వెంటనే శ్రీమహావిష్ణువు గుర్తుకు వచ్చి పరిపరివిధాల స్తుతించాడు. బ్రహ్మ ఆవేదనను శ్రీహరి గ్రహించి వేద సంరక్షణ కోసం యోగ రూపంతో ఒక దివ్యశరీరాన్ని పొందాడు. ఆ శరీరం చంద్రుడిలా ప్రకాశించ సాగింది. ఆ శరీరమే హయగ్రీవ అవతారం అయింది. నక్షత్రాలతో నిండిన ఆకాశం ఆయన శిరస్సుగా మారింది. సూర్యకిరణ కాంతితో ఆయన కేశాలు మెరవసాగాయి. ఆకాశం పాతాళం రెండు చెవులుగా, భూమి లలాటభాగంగా, గంగా సరస్వతులు పిరుదులుగా, సముద్రాలు కనుబొమ్మలుగా, సూర్యచంద్రులు కన్నులుగా, సంధ్య నాసికగా, ఓంకారమే ఆయనకు అలంకారంగా, విద్యుత్తు నాలుకగా, పితృదేవతలు దంతాలుగా, గోలోకం బ్రహ్మలోకం రెండు పెదవులుగా, తమోమయమైన కాళరాత్రి ఆయనకు మెడభాగంగా అలరారాయి. ఈ విధమైన ఒక దివ్యరూపాన్ని ధరించిన శ్రీహరి హయగ్రీవావతారం బ్రహ్మ ముందు నుంచి అంతర్ధానమై రసాతలానికి ప్రవేశించింది. అక్కడ హయగ్రీవుడు ఉదాత్త, అనుదాత్త స్వరయుక్తంగా పెద్దగా సామవేదాన్ని గానం చేయసాగాడు. ఆ గానరసం రసాతలంలో వేదాలను దొంగిలించి దాక్కున్న రాక్షసుల చెవులకు కూడా సోకింది. ఆ గాన రసవాహినికి ఆ రాక్షసులిద్దరు పరవశించి బ్రహ్మ దగ్గర నుంచి తాము తెచ్చిన వేదాలను ఒక చోట భద్రం చేసి గానం వినిపించిన దిక్కుకు పరుగులు తీశారు. అయితే ఇంతలో హయగ్రీవుడు రాక్షసులు దాచిన వేదాలను తీసుకొని సముద్ర గర్భం నుంచి బయటకు వచ్చి అక్కడ ఈశాన్యభాగంలో హయగ్రీవరూపాన్ని విడిచి తన స్వరూపాన్ని పొందాడు. రాక్షసులు గానం వినిపించిన దిక్కుకు బయలుదేరి వెళ్లి ఎంత వెతికినా, ఎక్కడ వెతికినా ఎవరూ కనిపించలేదు. వెంటనే తమ వేదాలను దాచి ఉంచిన ప్రదేశానికి వెళ్లి చూశారు. అక్కడ వేదాలు కనిపించలేదు. వెంటనే ఆ ఇద్దరూ రసాతలం నుంచి వెలుపలికి వచ్చి సముద్రంలో దివ్యతేజ కాంతి పుంజంలాగా ఉండి ఆదిశేషుడి మీద యోగ నిద్రాముద్రలో ఉన్న శ్రీమహావిష్ణువును చూశారు. ఆ రాక్షసులు తాము దాచిన వేదాలను అపహరించింది ఆ శ్వేతపురుషుడేనని, తమ దగ్గర నుంచి వేదాలను తెచ్చినది కాక ఏమీ తెలియనట్లు నిద్రిస్తున్నాడని కోపగించుకొని శ్రీమహావిష్ణువు మీదకు యుద్ధానికి వెళ్లారు. అప్పుడు విష్ణువు ఆ రాక్షసులతో యుద్ధం చేసి వారిని సంహరించాడు. ఇలా హయగ్రీవావతారం వేదోద్ధరణ లక్ష్యంగా అవతరించింది.

# మెడికల్ కాలేజీ పనులు పరిశీలన



పాడేరు : పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మిస్తున్న వైద్య కళాశాల పనులు ఏడు బ్లాకులు జనవరి-23 వ సం॥రానికి పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మరియు మౌళిక వసతుల కల్పన వ్యవస్థ మేనేజింగ్ డైరెక్టర్ డి.మరళీ కృష్ణ ఐఎఎస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎపిఎమ్ డిఎమ్‌సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం మెడికల్ కాలేజీ పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500కోట్ల రూ.తో నిర్మిస్తున్న వైద్య కళాశాల త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ముందుగా విద్యుత్ లైన్లు, సెట్టింగ్ ప్రణా ళికలు సిద్ధం చేసు కోవాలని ఆ పనులు రెవెన్యూ సహకారంతో చెయ్యాలని అన్నారు. అలాగే కాంపౌండ్ గోడ నిర్మాణం త్వరిత గతిన చేపట్టాలని రెవెన్యూ పరస్పర సహకారంతో పనులు పూర్తి చేయాలని అన్నారు. చింతపల్లి ఏరియా ఆసుపత్రికి స్థలం అడ్డంకులు లేకుండా చూసి త్వరితగతిన ఆసుపత్రి (సిహెచ్ సి)పనులు చేపట్టాలని అన్నారు. ఈ ఆసుపత్రి పనులు ప్రాజెక్టు అధికారి మరియు సబ్ కలెక్టర్ వారి సహకారం తీసుకుని నిర్మాణాలు చేపట్టాలని ఆయన అన్నారు. అంతకు ముందు ఎమ్డి ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి, సబ్ కలెక్టర్ వి.అభిషేక్ తో కలసి మెడికల్ కళాశాల నిర్మాణం పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్త వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎపిఎమ్ డిఐసి శివకుమార్, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ అచ్చెన్నాయుడు, పాడేరు తహశీల్దార్ ప్రకాశ్ రావ్ తదిత రులు పాల్గొన్నారు.

# 38వ వార్డులో డెంగ్యూ మరియు మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం : 38వవార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మలేరియా డిపార్ట్మెంట్ మరియు జివియంసి అధికారులు శు క్రవారం శనివారం లో ర్యాలీ నిర్వ హించి వ్యాధులు ప్రబలే సీజన్ కావడంతో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి మరియు వార్డు అధ్యక్షులు నరసింహచారి, జివిఎంసి అధికారులు స్పెషల్ ఆఫీసర్ ఝూన్సీ మేడం మరియు సీఓ రత్నం, వార్డు సెక్రటరీలు మలేరియా ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్, ఆర్‌పీ హెల్త్ సూపర్వైజర్ నంద రమేష్ కుమార్, సంఘం ప్రతినిధి పక్కి కొండబాబు మరియు వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పతనం మొదలయ్యింది : మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి






పాడేరు : వైసీపీ ప్రభుత్వ పతనం ప్రారంభమయ్యిందని, ప్రజల్లో జగన్మోహన్ రెడ్డిపై వ్యతిరేకత పరాకాష్టకు చేరిందన్నారు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రజలకు పెను భారంగా మారిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ పాడేరు డివిజన్ కేంద్రంలో తెలుగు దేశం పార్టీ భారీ బైక్ ర్యాలీ, ధర్నా కార్యక్రమం చేపట్టారు. శనివారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పిలుపు మేరకు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ వద్ద పెంచిన పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలు తగ్గించాలని, ఇదేమీ రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గాలంటే జగన్ పోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు తగ్గించటంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగటంతో మహిళలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని మహిళల ఉసురు తగిలి రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మత్యరాస వరహాలరాజు, టీడీపీ నేతలు బొర్రా నాగరాజు, విజయరాణి,యువ నాయకుడు కోడా వెంకట సురేష్ కుమార్,చిట్టిబాబు, గంగపూజరి శివ, జ్యోతి కిరణ్, కుమారి, కృష్ణమూర్తి,

గబ్బడ సింహాచలం,గబ్బడ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

అర్థనగ్నంగా నిరసన.. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో వంతడపల్లి గడ్డ లో అర్ధనగ్నంగా గ్యాస్ సిలిండర్ లతో నిరసన తెలిపారు నిత్యవసర ధరలు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని చేతగాని జగన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి. రామారావు.డి. విశ్వనాథం. మణికంఠ. తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న

# విద్యుత్ చట్టం సవరణలు వ్యతిరేకించండి

**విద్యుత్ ఉద్యమం లో అమరులైన విష్ణు వర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ లకు జోహార్లు**



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రం లో సి పి ఏం జిల్లా కమిటీ సభ్యుడు దీసరి గంగరాజు ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపు నకు నిరసనగా 2000ఆగష్టు 28న జరిగిన ఉద్యమం లో అసువులు బాసిన అమర వీరులకు నివాళు లర్పించరు.ఈకార్యక్రమం లో సిపిఎం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి దీసరి గంగరాజు మాట్లాడుతూ ఈ ఉద్యమ వీరుల నెత్తురు భషీర్ బాగ్ చౌరస్థాలో చీకటి రాజ్యం పై పోరుకు ఉద్యమ భేరి మ్రోగిం చారు.ప్రపంచబ్యాంక్ గులాం గిరికి ఉద్యమ స్ఫూర్తిగా ప్రాణత్యాగం చేసారు, వారు త్యాగాలకు స్ఫూర్తిగా ప్రపంచీ కరణ, ప్రైవేటీకరణ విధానాలపై పోరాటం కొనసాగాగించాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు జన్ని సుబ్బారావు (వార్డ్ మెంబెర్)పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలి

**నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపు**







అనంతగిరి : అరకు వేలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహం లో జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రజా వ్యతిరేకత మొదలైంది. భవిష్యత్ తెలుగు దేశం దే నని ఎన్నికలో ఇచ్చిన హామీలు వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిపోతునాయని నిరోద్యోగులకు ఉద్యోగ అవ కాశాలు ఎక్కడ లేవని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ స్థాయిలో ప్రజలోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత కార్యకర్తలే అని పార్టీ పటిష్టతకు ప్రజలకు చైతన్యం తేవాల్సిన బాధ్యతలు కార్యకర్తలే అని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టేం దుకు ప్రజా పోరాటాలకు ప్రజలకు సిద్ధం చేయాలని కార్యకర్తలకు,ప్రజలకు లిమాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌లి పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గ స్థాయి సమావేశంలో తెలుగు దేశం పార్టీ ఎస్ టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర, ఎస్ టి కమీషన్ సభ్యులు సివేరి అబ్రహం అలాగే తెలుగుదేశం పార్లమెంట్ కమిటీ నాయకులు, నియోజకవర్గ స్థాయి కమిటీ నాయకులు,నియోజకవర్గ పరిధిలో గల మండల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస గౌరవం ఇవ్వండి...చాలు

**సమావేశాల్లో కటిక నేలపై కూర్చోబెట్టడం మానండి : ఏఐటియుసి డిమాండ్**




విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : అంగన్వాడీలకు కనీస గౌరవాన్ని ఇచ్చే విధంగా అత్యవసరంగా అధికారులు చర్యలు చేపట్టాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ విశాఖ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు నర్సీపట్నంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. శనివారం జరిగిన జాయింట్ సమావేశంలో లో విధుల్లో ఉంటూ మరణించిన సిబ్బందికి కారుణ్య నియామకాలు కల్పించాలని కోరారు.

మినీ అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్, ఎన్ హేన్స్మెంట్ అమౌంట్ ను రిలీజ్ చేయాలన్నారు. విధుల్లో ఉండి చనిపోయినా...కనీస బీమా సౌకర్యం కల్పించడం లేదని కోరారు.జిల్లాలో తక్కువ సైజులో కోడిగుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. సెల్ ఫోన్లు, డివైజర్లు ఇచ్చేవరకు పాల సరఫరా ఆఫ్ లైన్ లో జరిగే విధంగా ఆదేశాలను సీడీపీఓ లకు జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా పి డి మాట్లాడుతూ భీమా సౌకర్యానికి సంబంధించి త్వరలోనే ఒక తీపి కబురు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించి మిగతా సమస్యలను డైరెక్టరేట్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం ఏ రాజు,ప్రాజెక్టు అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు చీడిగుమ్మల సత్య తదితరులు పాల్గొన్నారు.

# దేశవాళీ గిత్తను స్వీకరించి పూజలు చేసిన ఈఓ సూర్యకళ





సింహాచలం: శ్రీవరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో దేశీ జాతి ఆవులు కోడె దూడలను మాత్రమే స్వీకరిస్తామని ఇందులో భాగంగా ఇవాళ భక్తులు సమ ర్పించిన దేశవాళి గిత్తను దేవస్థానం తొలిపావంచ దగ్గర ఈఓ సూర్యకళ స్వీకరించారు ఇంకా పాలుకూడా వదలని సంకరజాతి జెర్సీ కోడెదూడలను తీసుకు రావద్దంటూ భక్తులను వెనక్కి పంపించారు.

అలాంటి సంకరజాతి వాటిని తీసుకురావొద్దని ఇలాంటి దేశీయ జాతి ఆవులు, గిత్తలనే తీసుకు రావాలని ఈఓ సూర్యకళ కోరారు. దేశీయ జాతులను కాపాడాలి భక్తులకు ఒక సందేశాన్నివ్వాలన్న ఉద్దేశంతో జోరు వానలోనూ ఈ గిత్తను స్వీకరించేందుకు స్వయంగా ఈవో నే తొలి పావంచ దగ్గరకు వచ్చి గిత్తకు పసుపు కుంకుమలతో పూజ చేసి స్వీకరించారు.

## కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో

# స్వర్ణకారులను అసంఘటిత కార్మికులుగా గుర్తింపు



విశాఖపట్నం : విశాఖజిల్లా, నగర పరిధిలో ఉన్న స్వర్ణ కారులు, అనుబంధ చేతివృత్తి పని వారులకు విశాఖ జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి పక్కి కొండబాబు పత్రికా ముఖంగా ఒక ప్రకటన విడుదల చేశారు. అదేమి టంటే కేంద్ర ప్రభుత్వం దేశం లోని కొన్ని రంగాలకు సంబం ధించిన పనివారలకు అసంఘ టిత కార్మికులుగా నమోదు మరియు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ జరుగు తున్నందున.... జిల్లాలోని, నగరంలోని స్వర్ణకారులు, అనుబంధ వృత్తుల కార్మికులు ఈ అసం ఘటిత కార్మిక గుర్తింపు కార్డు లను పొందేందుకు సంబం ధించిన శాఖ వెబ్సైట్ లో ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ లో గ్రామ సచివాలయం, మీ సేవా కార్యాలయాల్లో నమోదు చేయించుకుని, గుర్తింపు కార్డులను పొందాలని కోరారు. తద్వారా మన యొక్క చేతి వృత్తి కార్మికుల సంక్షేమం కోసం, మన సమ స్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వాలను కోరేందుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




**నాడు-నేడు పనులు సక్రమంగా చేసినందుకు ఉత్తమ ఉపాధ్యాయరాలుగా అవార్డు అందుకున్న దూరు శాంతికు సన్మానం**

అనంతగిరి : పెద్దబిడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధి లో గల జిపిఎస్ టిడబ్ల్యూ పట్టి పాఠశాల ఉపాధ్యాయురాలు దూరు శాంతి మన బడి నాడు నేడు పనులు సక్రమంగా చేసినందుకు ఆగష్టు 15వ తేదీన పాడేరుఐటీడీఏ పీవో చేతుల మీదుగాఉత్తమఉపాధ్యాయురాలు బహుమతి ఇచ్చినందుకు శనివారం పెద్దబిడ్డ స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం, సీఆర్‌పీ మరియు స్కూల్ కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు సన్మానం చేసి సత్కరించారు.

# ఇంటి నిర్మాణంపై నోటీసు

మాకవరపాలెం : ప్రభుత్వ భూమిలో అక్ర మంగా ఇంటిని నిర్మిస్తున్నట్టు అందిన ఫిర్యాదు మేరకు నోటీసు జారీ చేసినట్టు జంగాలపల్లి సచివాలయ కార్యదర్శి వి.దుర్గా గణేష్ తెలిపారు. జంగాలపల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టడాలు చేపడుతున్నట్టు గతంలో తహశీల్దార్ రాణీఅమ్మాజికి గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. అయినా నర్ల రాంబాబు అనే వ్యక్తి ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేస్తున్నట్టు ఫిర్యాదు అందటంతో ఆ కట్టడాన్ని పరిశీలించి నోటీసులు జారీ చేసినట్లు కార్యదర్శి చెప్పారు.

## పెట్రోల్, డీజిల్, గాస్ ధరల పెంపుపై
### 33వవార్డు టీడీపీ నాయకులు విల్లూరి చక్రవర్తి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



విశాఖపట్నం : పెట్రోల్, డీజిల్, గాస్ ధరల పెంపుపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, ధరలను అదుపు చేయలేని వైసీపీ ప్రభుత్వం అసమర్థ పాలనకు వ్యతిరేకంగా జీవీఎంసీ 33 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి మరియు విల్లూరి తిరుమల దేవి ఆధ్వర్యంలో చేపట్టిన చేపట్టిన నిరసన కార్య క్రమానికి పార్టీ శ్రేణులు, అత్యధిక శాతం లో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విల్లూరి మాట్లాడుతూ నిత్యావసరాలు ధరలు చుక్కలు తాకుతున్నాయి. వంట గ్యాస్ ఆడ పడుచుల కళ్ళల్లో నీళ్ళు తెప్పిస్తున్నాయి.మీ నిర్వాకం వల్ల అమాంతం పెరిగిన విద్యుత్తు చార్జీలు, ఎరువులు, పురుగు మందులు వంటి వాటి ధరలు పెంచి రైతాంగం కోలుకోలేని దెబ్బ తీశారు. అదే విధంగా ఇవాళ డీజల్, పెట్రోల్ ధరలు దేశంలో అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ పెట్రోల్ మీద వ్యాట్ 31.05 నుంచి 35 కు పెంచారు. ఆనాడు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా గగ్గోలు పెట్టారు..బాధుడే బాధుడే అన్నారు. ఇవాళ అధికారంలోకి వచ్చారు.. మీరు ఎందుకు తగ్గించలేకపోతున్నారు. కేంద్రం పెద్ద ఎత్తున రేట్లు పెంచుతున్నా మాట్లాడ లేని నిస్సహాయ స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారు. ఈ ప్రభుత్వం ధరలు పెంపు నిర్వాకం వల్ల ప్రతి పేద మధ్య తరగతి కుటుంబాల మీద 5 నుంచి 10 వేల రూ భారం పడింది. (కొవిడ్ నియమాలను పాటిస్తూ భౌతిక దూరం, పాటించడం జరిగింది).

# టీడీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




జగన్మోహన్ రెడ్డి పాలనలో గతంలో కంటే ఊహించని విధంగా చమురు ధరలు పెరగడం మనందరికీ తెలిసిందే అనీ నూకరాజు చెప్పారు. దేశం లో ఉండే అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లోని పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, పెట్రోల్ కంటే డీజిల్ ఎక్కువగా వాణిజ్య రంగానికి ఉపయోగిస్తారని, డీజిల్ ధరలు పెరగడం వలన రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. డిఎవన్ రాజు మాట్లాడుతూ ఆదాయం సృష్టించడం చేతకాని ప్రభుత్వం నకు ప్రజలపై పన్నులు భారం వేయడం తప్పా ఇంక ఏమీచేయలేదనీ అన్నారు. ధరలు వెంటనే తగ్గించేంత వరకూ టీడీపీ పోరాటం తప్ప దనీ హెచ్చరించారు.

భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అడ్డూ అదుపు లేకుండా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు దిగిరావాలనీ శనివారం తెలుగు దేశం పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు పిలుపు మేరకు తగరపువలస డివిజన్ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో తగరపువలస లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తగరపువలస బైపాస్ రోడ్డు నుంచి టీడీపీ శ్రేణులు పాదయాత్ర గా వచ్చి తాతాధియేటర్ జంక్షన్ వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి, జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ అధికారంలో ఉన్న

ఈ కార్య క్రమంలో....

తగరపువలస డివిజన్ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు 2,3వవార్డు కార్పొరేటర్ లు గాడు చిన్నికుమారిలక్ష్మి, గంటా అప్పల కొండ, 1,2,3,4 నాయ కులు , చిలక నర్సింగ రావు, బడిగంటం నీలకంఠం, గరికిన కింగ్, పాసి నర్సింగరావు, కొక్కిరి అప్పన్న, సిద్దార్ధ వర్మరాజు, పిట్టా సురేష్, పద్మనాభం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, వానపల్లి సత్యనారాయణ, దొంతల పైడిరాజు, పిల్లా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాలిబాటకు కరువైన మారుమూల గిరిజన గ్రామంలో వంతెన, రోడ్డు నిర్మించాలి
### జిల్లా కలెక్టర్‌కి కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు చింతాడి భూలక్ష్మి విన్నపం





అనంతగిరి : అరకు లోయ నియోజకవర్గం, ముంచింగిపుట్ న్యూస్ తేదీ: ఆగస్టు 28 అదో మారుమూల గిరిజన గ్రామం. నగరానికి దూరంగా విసిరి పారేసినట్లు ఉంటుంది. కనీసం మట్టి రోడ్డు కూడా లేని ఆ ఊరికి వెళ్లాలంటే అడవిని దాటాల్సిందే. తెలియనివారైతే.. ఆ కారడవిలో తప్పిపోతుంటారు కూడా. ఆ గ్రామాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యారని ఈ దుస్థితిని గుర్తించిన లిఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ శ్రీమతి శాంతకుమారి.లి అధికారులకు బుద్ధి లేదా నాయకులకు సిగ్గు లేదా అంటూ ఆమె ఆదేశాల మేరకు లిముంచింగిపుట్టు కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు చింతాడ భూలక్ష్మిలి శుక్రవారం ముంచంగిపుట్ మండలం బంగరమెట్ట పంచాయతీ పరిధిలో వందనపల్లి గ్రామంను సందర్శించి వారి దీన స్థితి పై ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ సుమారు 100 ఏళ్లుగా ఈ ప్రాంతంలో గ్రామస్తులు 80 కుటుంబాలు నివసిస్తున్నారని చుట్టుపక్కల గ్రామాలకు ఇదే దుస్థితి తో చాలా గ్రామాలు కారు చీకట్లో మగ్గుతున్నాయని నేటికీ ఈ ప్రభుత్వ అధికారులు ఏ ప్రజా ప్రతినిధులు ఈ గ్రామాలను సందర్శించ లేదని కాలిబాటకు కరువై అభివృద్ధికి ఆమడ దూరంలో నిస్సహాయ స్థితిలో ఉందని ఆమె అన్నారు. ముంచంగిపుట్ మండలం బంగరమెట్ట పంచాయతీ పరిధిలో వందనపల్లి గ్రామం. తమ గ్రామానికి రోడ్డు లేదని, సమస్య తీర్చాలని పలుమార్లు ప్రజా ప్రతినిధుల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఆ గ్రామానికి కి వెళ్ళు మార్గమధ్యంలో ఊట గడ్డ లోతుగా మారడం వలన కాళీ నడక కూడా వంతెన లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు లేకపోవడం వలన ఈ గ్రామానికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు అంబులెన్సులు రేషన్ అందక అడవి జంతువుల్లా జీవిస్తున్నామని గ్రామస్తులు తనతో ఆవేదన వ్యక్తం చేశారని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించి ఈ గ్రామానికి రోడ్డు వంతెన నిర్మించి ప్రభుత్వ పథకాలు పూర్తిగా అందేలా ఆదివాసి ఈ గ్రామ ప్రజల కష్టాలను తీర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువత తదితరులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగినది.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి, క్షేమంగా గమ్యాన్ని చేరండి
### - గులాబీ మొక్కలు ఇస్తూ చోడవరం సీఐ ఇలియాస్ మహ్మద్ ప్రచారం



హెల్మెట్ లేని వాహనదారులు నికి గులాబీ మొక్క అందజేస్తూ ట్రాఫిక్ సూచనలు చేస్తున్న చోడవరం సీఐ మహమ్మద్

చోడవరం : వాహనదారులు దయచేసి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని చోడవరం సీఐ ఇలియాస్ మహమ్మద్ వాహనదారులకు శనివారం అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం పై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారు లకు గులాబీ మొక్కలు ఇస్తూ సీఐ మహమ్మద్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రవాణా శాఖ రూపొందించిన నిబంధనలు పాటించాలని కోరారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు చేపట్ట డం జరుగుతుందన్నారు. అంతకు ముందు జరిగిన సమా వేశంలో సి ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులకు ఇరువైపులా పిచ్చి తుప్పలు పెరగడంతో వాహనాలు ప్రమాదాలకు కారణం గా మారాయని వాటిని తొలగించేందుకు చర్యలు చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎస్ ఐ అట్టాడ విభూషణ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉచిత మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : స్థానిక చిన్న బజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు( ఆదివారం ) 42వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించ నున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ మెడికల్ క్యాంప్ అన్ని వయసుల వారికి అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని భీమిలి ప్రజలందరూ ఉపయో గించుకోవాలని ఆయన మెడికల్ క్యాంపు నకు వచ్చేవారు కోవిడ్ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించి మాస్కులు ధరించాలని అన్నారు.

## డౌనూరులో విడివికె ప్రోగ్రాం ప్రారంభించిన ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



ప్రోగ్రాంను పరిశీలిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

కొయ్యూరు : కొయ్యూరు మండలం డౌనూరు, అంతాడ పంచాయతీలలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎంపి గొట్టేటి మాధవి విడివికె ప్రోగ్రాంను శనివారం ప్రారంభించారు. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ పరిధిలో అంతాడ విడివికె కేంద్రాల్లో 300 మంది సభ్యులచే కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఈ కేంద్రంలో ఉత్పత్తి అయిన అడ్డాకులు, చింతపండు, చీపుర్లు ప్రధాన పంటలుగా గుర్తించడం జరిగిందని, సభ్యులు వారి యొక్క అవసరాలు మొదలు వారికి కావలసిన శిక్షణ ఇవ్వడం, వాటికి కావలసిన పరికరాలు సమకూర్చడం జరిగిందన్నారు. యంత్ర పరికరాలను ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ద్వారా మార్కెట్‌లో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. శిక్షణలు ఏపిఎస్ఎస్‌డిసి వారి సమక్షంలో శిక్షణలు ఇవ్వడం, 10 కుట్టు మిషన్స్ 44,880/-, హైడ్రాసిలిక్ ప్లేట్ రూ.1,20,360, చింతపండు కేక్ మిషన్ రూ.1,50,000 మొత్తం రూ.3,15,240 రూపాయలు ఖర్చుతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షలు జల్లి బాబులు, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, పిఎసిఎస్ చైర్మన్ అప్పన్న గజ్జయ్యదొర, వార నూకరాజు, అప్పన వెంకటరమణ, బడుగు రమేష్, గాడి సత్తిబాబు, బిడిజనా అప్పారావు, పొట్టిక పోతురాజు, కొప్పు రాజులమ్మ, గాడి అచ్చిరాజు, సావిత్రి,బండి సుధాకర్, వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసి అభ్యర్థులు పాల్గొన్నారు.



# హైస్కూల్లో నీటి కుళాయి పైపులు ధ్వంసం



గొలుగొండ : గొలుగొండ మండలం ఏఎల్‌పురం మేజర్ పంచాయతీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు నీటి కొళాయి పైపులను ధ్వంసం చేశారు. నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ఇటీవల పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు విద్యార్థులకు తాగునీరు అందించేందుకు గాను కొత్త కుళాయి పైపులను నిర్మించారు. ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం విధులకు హాజరైన ఉపాధ్యాయులు 30 పైపులను ధ్వంసం చేసినట్లు గుర్తించారు. రాత్రి వేళల్లో ఆకతాయిలు ఘటనకు పాల్పడిన ఉంటారని హెచ్ఎం కేడిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న కేడీపేట ఎస్సై ఎ.సూర్య నారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

## సాంఘిక సంక్షేమ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ



గొలుగొండ : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలయోగి గురుకుల పాఠశాల గొలుగొండలో 6వ తరగతి నుంచి 9వ తరగతిలో 2021-2022 విద్యా సంవత్సరాలకు మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరించబడుతుందని పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రేమారావు తెలిపారు. కావున ఆసక్తి గల విద్యార్థులు అందరూ 31. 8. 2021. తేదీన. సాయంత్రం 5 గంటల లోపు పాఠశాలకు వచ్చి దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో 2.9.2021 తేదీన లాటరీ పద్ధతి ద్వారా కేటాయించబడి తాయని తెలియజేశారు. మరెన్ని వివరాలకు 8008001392 నెంబరుకు సంప్రదించాలన్నారు. లాటరీ సమయానికి సీట్లు సంఖ్య మార్పులు, చేర్పులు ఉండవచ్చునన్నారు. సీట్లు ఖాళీ వివరాలు తెలయజేయాలన్నారు. 6వ తరగతి ఎస్సీ 20, ఎస్టీ 1, బిసి 2, ఒసి 1, 7వ తరగతి ఎస్టీ 2, ఒసి1, 8వ తరగతి ఎస్సీ 3, బిసి 1, ఒసి 1, 9వ తరగతి ఎస్సీ 1, బిసి 1 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు.

# గాజువాక నుంచి మరో యువ స్టార్ బెవిన్ రెడ్డి

***-బెవిన్ రెడ్డి నటించిన "కృష్ణగాడు" వెబ్ సిరీస్ మొదటి ఎపిసోడ్ రిలీజ్***
***-నటనతో అందర్నీ హౌరా అనిపించిన బెవిన్ రెడ్డి***
***-గాజువాక నుంచి మరో స్టార్ వచ్చేశాడు అంటున్న తెలుగు ప్రేక్షకులు***
***-'కృష్ణ గాడు' వెబ్ సిరీస్ మార్కెట్లో హల్చల్***




గాజువాక : టాలీవుడ్ రంగానికి గాజువాక ప్రాంతానికి ఒక ప్రత్యేక అనుబంధం ఉంది .గాజువాక టైటిల్ తో వచ్చిన చిత్రాలు, పాటలు గానీ మార్కెట్లో సంచలనం రేపాయన్నది సినీ లోకానికి తెలియంది కాదు. అందులో ఒకటి మెగాస్టార్ నటించిన అన్నయ్య చిత్రంలో ఆట కావాలా.. పాట కావాలా.. గాజువాక సెంటర్ లో ప్లాట్ కావాలా అన్న పాట, తేజ దర్శకత్వంలో ఉదయ్ కిరణ్ నటించిన చిత్రం లో గాజువాక పిల్ల...మేము గాజులోలుం కాదా.... అనే పాటలు ఒక సంచలనం రేకెత్తించడంతో పాటు ఆ చిత్రాలకు కాసుల వర్షం కురిపించాయి. ఇప్పటికే గాజువాక నుంచి సీనియర్ నటులు గా ప్రసన్నకుమార్ అనేక చిత్రాల్లో నటించడంతో పాటు సొంతంగా చిత్రాలు నిర్మించి ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. గాజువాక ప్రాంతం నుంచి ప్రిన్స్ హీరోగా బస్ స్టాప్, మరి కొన్ని చిత్రాల్లో నటించారు. హై స్కూల్ రోడ్డు ప్రాంతానికి చెందిన కార్తీక్ హీరో గా చేశారు. తిప్పల కుటంబం నుంచి కూడా సినీ రంగంలో ఉన్నారు. అలాగే డాన్స్ మాస్టార్ వెంకట్ డైరక్టర్ గా రెండు చిత్రాలు తీసారు....

ఇప్పుడు సినీ రంగంలో గాజువాక ప్రాంతానికి చెందిన 14 ఏళ్లకే బెవిన్ రెడ్డి "కృష్ణ గాడు" అనే వెబ్ సిరీస్ తో హీరో గా నటించి టాలీవుడ్ ప్రేక్షకులతో పాటు గాజువాక ప్రేక్షకుల మనసులు దోచుకున్నాడు .

బెవిన్ రెడ్డి నేపథ్యం.......బెవిన్ రెడ్డి తిప్పల కుటుంబం నుంచి వచ్చిన వారసుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై గాజువాక లో గెలుపొందిన తిప్పల నాగిరెడ్డి మనవడు, గాజువాక వైసిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి , ఎమిలి జ్వాలా ముద్దుల కుమారుడే ఈ బెవిన్ రెడ్డి. తిప్పల కుటుంబం సినీ రంగంతో పాటు హోటల్స్, థియేటర్లు అన్ని రంగాల్లోని వారు కీలక పాత్ర పోషిస్తున్నారు.

సాదా సీదా సినీ కళాకారుడుగా సినీ ఆరంగేట్రం ......

తిప్పల బెవిన్ రెడ్డి సినీ రంగం లో అడుగు పెట్టాలంటే సినీ వారసు లైన రామ్ చరణ్, అఖిల్ లాగా 100 కోట్ల బడ్జెట్ తో సినీ రంగంలో అడుగు పెట్టవచ్చు. కానీ బెవిన్ రెడ్డి అలా కాకుండా సాదా, సీదా సినీ కళాకారుడిగా ఎవరి సహాయం తీసుకోకుండా సొంతంగా మొబైల్లో చిత్రీకరించుకొని, తానే ఎడిటింగ్, డబ్బింగ్ చేసుకొని చిన్న చిన్న ఫోటో షూట్ లతో ప్రారంభించాడు. ఇప్పుడు వెబ్ సిరీస్ తో తన మొదటి సినీ ఆరంగ్రేటం చేశాడు. మొదటి ఎపిసోడ్ తోనే టాలీవుడ్ ప్రేక్షకులను, గాజువాక ప్రేక్షకులు మనసు దోచుకునే విధంగా నటించాడు బెవిన్. 'కృష్ణ గాడు'...వెబ్ సిరీస్ కోసం మాట్లాడుకున్నట్లు అయితే పల్లెటూరులో అద్భుతమైన ప్రేమ కథగా తెర మీదకు వచ్చింది .బెవిన్ రెడ్డి ఇందులో రామకృష్ణ పాత్ర పోషిస్తూ తన ఎంట్రీ పాత జ్ఞాపకాలు గుర్తు చేసే విధంగా అట్లాస్ సైకిల్ తో స్నేహితులుతో పోటీ పడుతు స్కూల్ కి వెళ్తూ కనిపిస్తాడు. పాఠశాలలో శిరీష అనే మరో విద్యార్థిని చూసి ప్రేమలో పడతాడు రామకృష్ణ. పాఠశాలలో సన్నివేశాలు, మాస్టర్ పాఠాలు చెప్పినప్పుడు సన్నివేశాలు గానీ స్నేహితులతో నటించినప్పుడు బెవాన్ రెడ్డి హావభావాలు ఎక్కడ కొత్తగా, మొదటి సారిగా నటించినట్టు ఎక్కడా కనిపించవు. కచ్చితంగా గాజువాక నుంచి మరో స్టార్ వచ్చాడని అందరూ భావిస్తున్నారు. సినీ ప్రపంచంలో ఉన్నతి శిఖరాలను అధిరోహించాలని గాజువాక ప్రజలే కాదు... విశాఖ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలు తగ్గించాలని

# అరకు వ్యాలీ పట్టణ కేంద్రంలో తెలుగు దేశం పార్టీ భారీ ర్యాలీ

### ధర్నా, ప్రభుత్వ పతనం మొదలైంది : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌లి



డుంబ్రిగూడ : అరకు వ్యాలీ పట్టణ కేంద్రంలో చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద పెంచిన పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలు తగ్గించాలని ఇదేమీ రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం నిత్యావసర సరుకుల ధరలు తగ్గాలంటే జగన్ పోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు తగ్గించటం లో ముఖ్యమంత్రి విఫలం అయ్యారు పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలు పెరగటం తో మహిళలు ప్రభుత్వం పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారనీ మహిళల ఉసురు తగిలి రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి పతనం కాయం అని గిరిజన హక్కులు,చట్టాలు అమలు చేయడం లో ప్రభుత్వం పూర్తిగా విపలం అయిందని జీ ఓ నెంబర్ 3 పై ముఖ్యమంత్రి కు కనీస స్పందన కూడ లేదని నాడు జగన్ కావాలి అనుకునవారే వైసీపీ పాలన మీద వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వం పై ప్రజల ఆగ్రహం మొదలైందని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు అరకు వ్యాలి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించదాంతో తెలుగు దేశం పార్టీ నాయకులకు నూతన ఉత్తేజం వచ్చింది కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీవేరి దొన్ను దొర,ఎస్టీ కమిషన్ మెంబర్ సీవేరి అబ్రహం, మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, సుబ్బారావు,బుజ్జి బాబు సర్పంచులు పీట్టెలి దాసు బాబు, బాకూరు వెంకటరమణ రాజు, పాంగి పాండురంగ స్వామి, తమర్లా సత్యనారాయణ, శ్రీనివాసరావు, జన్ని అప్పారావు, టీడీపీ సీనీయర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, జెడ్పీటీసీ అభ్యర్ధులు శెట్టి అరుణ కుమారి, సాగర సుబ్బారావు, టీడీపీ నాయకులు అమ్మన, అప్పాలు,ఆనంద్, జోగులు,శ్యామ్, కూడా వెంకటరావు, శశి భూషణ్ నాయుడు, వంతల నాగేశ్వరరావు సూర్యకాంతం,రమా, టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## వైసీపీ యువజన విభాగం

# రాష్ట్ర అధికార ప్రతినిధిగా గొర్లి గోపి

### సిఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గోపి

పరవాడ : వైఎస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా గొర్లి గోపిని అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు వెల్లవడినట్లు గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్మలుకుమారుడు గొర్లి గోపీ తెలిపారు. ఈ సందర్భంగా గొర్లి గోపి మాట్లాడుతూ మండల స్థాయి నాయకులు సలహాలుతో పార్టి బలో పేతానికి అహర్నిసులు శ్రమిస్తానుఅన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన మన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి కి మరియు పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ కి గొర్లిగోపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ రామారావులను మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులు



విశాఖపట్నం : విశాఖ తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం దక్షిణ నియోజకవర్గ అధ్యక్షుడు గొలగాని జయంత్ విశాఖ పార్లమెంటు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారిని జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి విభాగంలో విద్యార్థి సమస్యలపై అనునిత్యం కృషి చేస్తూ పార్టీకి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో...

జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎస్ రతన్ కాంత్. ప్రధాన కార్యదర్శి జోషి యాదవ్ దక్షిణ నియోజకవర్గ అధ్యక్షుడు గొలగాని జయంత్. జిల్లా కార్యదర్శి పంపాన దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో ఫీజుల ఖరారు పై హర్షం

**- అధిక ఫీజులు వసూలు చేస్తే టోల్ ఫ్రీ నెం సంప్రదించండి. - కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్**



విశాఖపట్నం : తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజ మాన్యాలకు న్యాయం జరిగేలా రాష్ట్రంలో తొలిసారిగా ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూళ్లు, జూనియర్ కాలేజీలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు ఖరారు చేసిందని 39 వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ మీడియాకు తెలిపారు. వన్ టౌన్ లోని తన కార్యాలయంలో సహచర కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. పాఠశాల విద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ ద్వారా జగన్ సర్కార్ ఆయా విద్యాసంస్థల నిర్వహణకు అయ్యే వాస్తవిక ఖర్చును ప్రామాణి కంగా తీసుకుని ఫీజులను నిర్దేశించి0దని తెలిపారు. దీన్ని తల్లిదండ్రులు, ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వాహకులు స్వాగతిస్తు న్నారని చెప్పారు. పంచాయితీ, పట్టణ, కార్పొరేషన్ల వారీగా ఫీజులు నిర్ణయించిందని అతిక్రమించి అధిక ఫీజులు వసూలు చేస్తే 9150381111 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విళ్లూరి భాస్కర్ రావు, ఉరికిటి నారాయణ,. మాజీ కార్పొరేటర్ బోధిలపాటి ఉమ పాల్గొన్నారు.

# 69వ విముక్తి స్వాతంత్ర్య దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం : సిరిపురం దగ్గర ఉన్న ఆంధ్ర యూనివర్సిటీలో మాన్యశ్రీ ఏయూ వైస్ ఛాన్సర్ ఆచార్య పి.వి. జి డి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా బీసీ సేన ఆధ్వర్యంలో ఆగస్టు 31, మంగళవారం మధ్యాహ్నం.గం.3లకు జరగబోయే భారతదేశ 69వ విముక్తి స్వాతంత్ర్య దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సంచారజాతుల వారికి ఉన్న సమ స్యలు పరిష్కరించడానికి సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా ఏ యుఈసీ సభ్యులు స్టీఫెన్ గారు, ఆచార్య ఎన్ఏ డిపాల్, ఆచార్య టీ షారోన్ రాజు సంచార జాతుల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు బీసీ సేన స్టేట్ యూత్ ప్రెసిడెంట్ అనచంద్ర ప్రసాద్, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పితాని ప్రసాద్ గారు, బీసీ పరిశోధకులు దళిత్ ఈశ్వర్ పట్నాయక్, చిన్నంనాయుడు, పరదేశి తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా ప్రజలు మనిషి పైలా జన్మదిన వేడుకులు

## ముఖ్య అతిధిలుగా ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరు



పరవాడ : పరవాడ గ్రామంలొ గల వై.సి.పి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి వెంకట సత్యవతి విష్ణుమూర్తి , పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ , అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాధ్ , డిసిసిబి చైర్మన్ చింతకాయల అనిత సన్యాసిపాత్రుడు(జమ్మీలు) ,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ,ద్రోణంరాజు శ్రీవాత్సవ పాల్గొని కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు ఆర్థిక సహాయం తో పరవాడ పంచాయతీ పారిశుధ్య కార్మికులు కు, ఆశ వర్కర్లు కు, ఏఎన్ ఏమ్ లు కు పదికేజీ లు రైస్ బ్యాగ్ లు పుట్టినరోజు సందర్భంగా పైల శ్రీనివాసరావు వారికి అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ,పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల జూనియర్ అప్పలనాయుడు,,85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, 73వ వార్డ్ జివిఎమ్ సి కార్పొరేటర్ భూపతి రాజు సుజాత, 68 వ వార్డు కార్పొరేటర్ గుడివాడ లతీశ్ అనూష, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపుడి భగవాన్ జైరామ్, సబ్బవరం ఎం.పి. పి అభ్యర్థి బొకం రాము నాయుడు, సబ్బవరం జడ్పీటీసీ అభ్యర్థి తుంపాల అప్పారావు, పెందుర్తి ఎం.పి.పి అభ్యర్థి నక్క కనకరాజు, పెందుర్తి జడ్పీటీసీ అభ్యర్థి ఇప్పిలి కనకరాజు, సబ్బవరం వై.ఎస్.ఆర్.సి.పి మండల మహిళ అధ్యక్షురాలు బీ.పద్మ,వెన్నెల సన్యాసిరావు , పరవాడ మండల లో గల సర్పంచ్ లు చింతకాయల సుజాత ముత్యాలు,బొంది అచ్చిబాబు,కూర్ణపు వరలక్ష్మి సీతారామయ్య, చేపలుమసేను,కోన రామారావు, బండారు కల్పన రాజశేఖర్,గొర్లి గోపి,బొడ్డపు చిన్నారావు, బొడ్డపు రమణ, గొల్లవిల్లి శ్రీను,మడక సూరిబాబు, నందవరపు శ్రీను,దళాయి నదియా,పేదిశెట్టి శేఖర్, పరవాడ మండలంలో గల సర్పంచ్ లు, ఎం.పి.టీ.సి అభ్య ర్థులు , వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ లు ,పాత్రికేయులు, పైల అభిమానులు పాల్గొన్నారు.



## ఈనెల 31న ఆంధ్ర యూనివర్సిటీలో జరుగు భారతదేశ సంచారజాతుల 69వ విముక్తి స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమానికి మేయర్‌కు ఆహ్వానం



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కార్యాలయం నందు గ్రేటర్ సిటీ మేయర్ గొలగాని హరి వెంకటకుమార్ ని ఆగస్టు 31న ఆంధ్ర యూనివర్సిటీలో జరగే భారతదేశ సంచారజాతుల 69వ విముక్తి స్వాతంత్ర దినో త్సవం కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ ఎంబిసి కులాలైన సంచార జాతుల వారికి అన్ని విధాలా వారి సమస్యలు పరిష్కరించడానికి సహకరిస్తారనని ఉన్నత అధికారులకు, ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి మీ సమస్య తీసుకెళ్తానని తెలియజేస్తూ తద్వారా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా ప్రజానీకానికి నిర్వాహకులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంచార జాతుల వ్యవస్థాపక రాష్ట్రఅధ్యక్షులు మరియు బీసీ సేన యువజన రాష్ట్ర అధ్యక్షులు అనచంద్ర ప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పితాని ప్రసాద్, వి..శ్రీదేవి వైఎస్ఆర్సీపీ మహిళా రింగ్ రాష్ట్ర కార్యదర్శి, దంతేశ్వర్ పట్నాయక్ బిసి పరిశోధకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 100 లీటర్ల నాటుసారా పట్టివేత

కొయ్యూరు : మండలంలోని గుంటపల్లి, దొడ్డవరం గ్రామంలో నాటుసారా అమ్ముతున్న వారిపై దాడి చేసి ఐదుగురు నిందితులను అదుపులో తీసుకున్నామని కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర తెలిపారు. 100 లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నాటుసారా విక్రయించిన, తయారు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# పోషకాహారంతో కరోనా వైరస్ కు అడ్డుకట్ట

## గీతం అంతర్జాతీయ వెబ్ నార్ లో నిపుణులు



సాగర్‌నగర్ : ప్రపంచ జనాభాను శారీరకంగా నిర్వీర్యం చేయడమే కాక ప్రాణాంతకంగా పరిణమించిన కరోనా వంటి వైరస్ లకు సమతుల పోషకాలతో నే అడ్డుకట్ట వేయడం సాధ్యపడుతుందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగాలు శనివారం నిర్వహిచిన అంతర్జాతీయ వెబ్ నార్ లో నిపుణులు సూచించారు. న్యూయార్క్ లోని లాంగ్ బీచ్ కెమికల్స్ అధ్యక్షుడు డాక్టర్ గద్దె భాను ప్రసాద్ మాట్లాడుతూ కరోనా బారిన పడి కోలుకుంటున్న వారిలో చికిత్సకు వాడిన స్టెరాయిడ్స్ వంటి మందుల ప్రభావం చాలా కాలం ఉంటుందన్నారు. జుట్టురాలడం, కీళ్ళ నొప్పుల వంటి సమస్యలతో పాటు గుండె, ఊపిరితిత్తులు, జీర్ణాశయం సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెరగాలంటే సమస్థాయిలో పోషకాలు అందాలన్నారు. చాలామంద కరోనా రోగులలో డి3 విటమిన్ లోపం ప్రాణాలను హరించిందని తెలిపారు. కరోనా ప్రభావం శరీరంలోని ఇతర అవయవాలపై ఎలా ఉందో అధ్యయనం జరగాల్సి ఉందనన్నారు. ప్రముఖ ఆక్యుపేషనల్ హెల్త్ ఫిజీషియన్ డాక్టర్ జి.విజయ్ మాట్లాడుత్తు డి3 విటమిన్ లోపం ఉన్న వారు కరోనా తో ఎక్కువ ఇబ్బంది పడటం వాస్తవమేనని అన్నతే శరీరానికి అన్ని పోషకాలు సమంగా అందితే అరోగ్య సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. డి3 విటమిన్ వల్ల కరోనా ప్రభావం తగ్గటమే కాకుండా థైరాయిడ్, మధుమేహం, రక్త ప్రసరణలో ఇబ్బందులు తొలగిపోవడం చాలామందిలో గుర్తించామన్నారు. కరోనా బారిన పడి కోలుకున్న వారు శరీరంలో ఇతర అవయవాల పనితీరుపై పరీక్ష చేయించు కోవాలని సూచించారు. అమెరికాలోని ఫ్లోరిడా కు చెందిన ఫార్మశీ నిపుణురాలు డాక్టర్ ప్రియాంక సంతోష్ మాట్లాడుతూ చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు డి3 విటమిన్ ఏఏ మైతాదులో వినియోగించవచ్చో వివరించారు. నెబులైజర్ ద్వారా డి3 విటమిన్, హైడ్రోజన్ పెరాక్సైడ్ ద్రావణాన్ని వాడటం వల్ల కలిగే ప్రయోజనాన్ని వివరించారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్. శరత్ చంద్రబాబు, వెబ్ నార్ కన్వీనర్ ప్రొఫెసర్ సురేఖ, కన్వీనర్ డాక్టర్ విజయరేఛల్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలకు నాటి బాబు ప్రభుత్వమే కారణం

**- గత ప్రభుత్వ హయాంలో కేంద్రంలో భాగస్వామ్యం ఉండి కూడా రూ.28ల పెట్రోల్ ధరను రూ.80 తీసుకొచ్చిన ఘనత బాబుది కాదా!**

**- అచ్చెన్నాయుడు టెక్కలి లో ఎందుకు ధర్నా చేయలేదు**

**- టీడీపీ అధ్యక్షుడు అచ్చం నాయుడు పై కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్ ఆగ్రహం**



విశాఖపట్నం : ఇటీవల కాలంలో ప్రజలకు అందనంత ఎత్తులో పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడానికి గత ప్రభుత్వ తప్పిదాలేనని ఆంధ్ర ప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై శనివారం చేసిన నిరసన ధర్నా కార్యక్రమంలో సీఎం జగన్ ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేశారని ఈ వ్యాఖ్యను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేడాడ తిలక్ పేర్కొన్నారు. ఈ విషయమై శనివారం సాయంత్రం విశాఖ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం హయాంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు ఉండి ఆయన సారధ్యంలో కేంద్ర ప్రభుత్వానికి భాగస్వామ్యం లో 28 రూపాయలు ఉన్న పెట్రోల్ ధర 80 రూపాయలకు చేరుకుందని మరి ఆ కాలంలో తెలుగుదేశం ప్రభుత్వ పెద్దలు ఏం చేశారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు కాలంలో 600 హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా అమరావతి పేరుతో అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు మరి టిడిపి మంత్రివర్గ పెద్దలు లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని తిలక్ ఎద్దేవా చేశారు. జగన్ కొనసాగించిన ప్రజాసంకల్పయాత్ర లో రాష్ట్రం నలుమూలలా తిరిగి ప్రజల సమస్యలు గుర్తించి ఇచ్చిన హామీలు కన్నా మరిన్ని ప్రజాసంక్షేమ హామీలు నెరవేర్చుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలడం అచ్చెన్నాయుడు క్రూరా బుద్ధికి నిదర్శనం అన్నారు. అధికారం కోల్పోయిన అచ్చెన్నాయుడు మంద బుద్ధితో వైకాపా పార్టీ పెద్దలను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు.

# బ్యాంక్ ఖాతాలను జివిఎంసి యాప్ లకు లింకు చేసినట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన**



విశాఖపట్నం : మహా విశాఖ నగరపాలక సంస్థ చెత్త నిర్వహణపై వసూలు చేస్తున్న యూజర్ చార్జీలను జివిఎంసి పరిధిలోని ఇంటి యజమానుల బ్యాంక్ ఖాతాలకు లింకు చేసినట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తవమని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన ఈ ప్రకటన ద్వారా తెలిపారు. చెత్త నిర్వహణపై యూజర్ చార్జీలను ప్రజలు తమ ఫోన్ పే, గూగుల్ పేల ద్వాం లేదా జోనల్ కార్యాలయాలలో ఉన్న కౌంటర్ల నందు చెల్లిస్తున్నారని తెలిపారు.

అంతేకానీ యూజర్ చార్జీలను పౌరుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు జివిఎంసి యాప్‌లకు లింకు చేసి లావాదేవీలు జరపడం అవాస్తవం అని తెలిపారు. ఇటువంటి అవాస్తవ వార్తలను జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# పోలవరం పనులు భేష్

**- గేట్ల పనితీరును పరిశీలిస్తున్న అధికారులు**

**- పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన సీడబ్ల్యూసీ, సీఎస్ఎంఆర్ఎస్ అధికారులు**

పోలవరం : పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని సీడబ్ల్యూసీ, సీఎస్ఎంఆర్ఎస్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెండింగ్ డిజైన్‌లకు సంబంధించి, ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరును ప్రాజెక్టు సీఈ సుధాకర్‌బాబును అడిగి తెలుసుకున్నారు. స్పిల్ వే, గేట్ల పనితీరు, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్, గ్యాప్-1, గ్యాప్-3, ఫిష్ ల్యాడర్ పనులను, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.

పరిశీలనలో సీడబ్ల్యూసీ సీఈ మున్నీలాల్, డైరెక్టర్ హరికేష్‌కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఎంబాక్‌మెంట్ ఖయ్యూమ్‌మహ్మద్ తదితరులున్నారు.

# సత్యదేవుని సన్నిధిలో 'చొక్కాకుల'





అన్నవరం : అన్నవరం రమాసత్యనారాయణ స్వామి దర్శనార్థం వెళ్లిన విశాఖపట్నం కాకినాడ- పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు లకు ఆలయ అదికారులు సాదర స్వాగతం పలికి గోత్ర నామాలచే స్వామివారికి అభిషేకం చేసి, వేదపం డితులచే వేద ఆశీర్వచనం చేసిన పిమ్మట స్వామివారి తీర్థప్రసాదంలు స్వీకరించి అలయ అధికారులకు దన్యవాదములు తెలిపారు .

# విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు పాల్గొన్నారు.

# కె.జి.హెచ్. లో సౌకర్యాలను మరింత అభివృద్ధి పరచాలి

**జిల్లా కలెక్టరు డా.ఏ.మల్లిఖార్జున**





విశాఖపట్నం : కింగ్ జార్జి ఆసుపత్రిలో సౌకర్యాలను మరింత మెరుగు పరచాలని జిల్లా కలెక్టరు డా.ఏ.మల్లిఖార్జున కె. జి.హెచ్. సూపరింటెండెంట్ ను ఆదేశించారు. శనివారం ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను, వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి పరిశుభ్రంగా వుండాలని, రోగులకు, వారితో వచ్చే సహాయకులకు ఎటువంటి అసౌర్యం కలుగకుండా కార్పొరేట్ సౌకర్యాలతో తీర్చి దిద్దాలన్నారు. ఆసుపత్రి లోపల, ప్రాంగణంలో సి.సి. కెమేరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇంతకు ముందు తాను కె. జి. హెచ్ ను పరిశీలించి నపుడు చేసిన సూచనల మేరకు తీసుకున్న చర్యలను పరిశిలించారు. పాడైన పడకలు, సామగ్రి మార్పు, గోడలకు రంగులు మొదలైన పనులు జరుగుతున్న తీరును పరీక్షించారు.

మరుగుదొడ్లను మరింత అధునాతనంగా వుంచాలన్నారు. క్యాజువాల్టీలో చేపట్టిన పనులను పరిశీలించారు. పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు. కొత్త ఫ్రిడ్జ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ మైథిలి, ఆర్.ఎమ్.ఓ. డాక్టర్ విజయశంకర్, ఎ.పి. ఎస్..ఎమ్.ఐ.డి.సి. ఈ.ఈ. నాయుడు పాల్గొన్నారు.






# 13 మందికి భాషా సేవా పురస్కారాలు అందించిన లక్ష్మీ పార్వతి

గుంటూరు: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి భాషా పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, సంస్కృత భాష అభివృద్ధికి కృషి చేసిన 13 మందికి గిడుగు రామమూర్తి భాషా పురస్కారాలు తెలుగు, సంస్కృత అకాడమీ అందించింది. ఈ కార్యక్రమంలో తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. తెలుగు, సంస్కృత అకాడమీ ఎంపిక చేసిన.. ఆచార్య రఘునాథ శర్మ, డాక్టర్ కాంపల్లె రవిచంద్రన్, మొవ్వ వృషాద్రిపతి, డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి, వాడ్రేపు సుందర రావు, డాక్టర్ ధూళిపాళ రామకృష్ణ, డాక్టర్ ఉపద్రష్ట వెంకటరమణ మూర్తి, ఎస్. సుధారాణి, జీఎస్ చలం కెంగార మోహన్, శ్రీమతి షహనాజ్ బేగం, మల్లిపురం జగదీష్, పచ్చా పెంచలయ్యలకు లక్ష్మీపార్వతి, ఆదిమూలపు సురేష్ గిడుగు రామకృష్ణ భాషా పురస్కారాలను అందించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com